# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :125 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శుక్రవారం 18-07-2025 | పేజీలు:4 వెల: 2.00


### మధ్యాహ్నం వేళల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

హైదరాబాద్,హైదరాబాద్ లో వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు షాక్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల విషయంలో మరింత స్పీడ్ పెంచేందుకు సిద్ధమవుతున్నారు. మధ్యాహ్నం కూడా తనిఖీలు చేసేందుకు ప్లాన్ రెడీ చేస్తున్నట్లుట్రాఫిక్ జాయింట్ సీపీ జోయెల్ డేవిస్ తెలిపారు. ఇకనుంచి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో సర్ప్రైజ్ డే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు- చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ అంటే వీకెండ్స్ నైట్ మాత్రమే చేస్తారు అనే భావనలో ప్రజలు ఉన్నారు.. ఇక నుంచి డే-టైమ్ లో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు.జూన్ నెలలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో స్కూల్ బస్ డ్రైవర్లు మద్యం సేవించి పట్టుబడటం ఆందోళన కలిగించిందని అన్నారు. 35 మంది స్కూల్ బస్ డ్రైవర్లు పట్టపగలు డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరకడం షాక్ కి గురి చేసిందని అన్నారు. బస్, వ్యాన్, ఆటో డ్రైవర్లు ఉదయం వేళలో మద్యం సేవించి వాహనాలు నడుపుతునట్లు- గుర్తించినట్లు చెప్పారు. ఉదయం వేళల్లో స్కూల్ బస్ డ్రైవర్లు, ఇతర వ్యాన్, ఆటో డ్రైవర్లు మద్యం సేవించి నడపటం వలన ప్రమాదాలు పెరుగుతున్నాయని..

## తెలంగాణలో రిజినల్ రింగ్ లైన్ ఏర్పాటు చేయండి..



ఢిల్లీ: తెలంగాణ లో రిజినల్ రింగ్ లైన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ) కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ నేడు కేంద్రమంత్రిని కలిశారు.. తెలంగాణలోని పలు రైల్వే ప్రాజెక్ట్ ల గురించిన ఆయనతో చర్చించారు.. పెండింగ్ లో ఉన్న పలు ప్రాజెక్ట్ లను ప్రస్తావిస్తూ వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు.. ఐటీకి సంబంధించిన అంశాలపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. దీనిపై రైల్వే మంత్రి సానుకూలంగా స్పదించారు. ఈ సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘువీర్ రెడ్డి కూడా పాల్గొన్నారు..

## తెలంగాణ వాదులు భయపడుతున్నదే నిజం అవుతున్నదని

హైదరాబాద్: తెలంగాణ వాదులు భయపడుతున్నదే నిజం అవుతున్నదని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి (జగదీష్ రెడ్డి) అన్నారు. తెలంగాణ హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా ఏపీకి దారాదత్తం చేస్తున్నదని. కేసీఆర్ ఏ నీళ్ల కోసమైతే పోరాడారో ఆ నీళ్లను రేవంత్ రెడ్డి ఏపీకి కట్టబెడుతున్నారు. మన నడుము మనకు కాకుండా చేసే కుట్ర జరుగుతుందని. ముందు ఢిల్లీకి వెళ్లేది లేదన్న రేవంత్ రెడ్డి.. అక్కడి నుంచి వచ్చిన ఒక్క ఫోన్ కాల్‌తో హుటాహుటిన పయణమయ్యాడని. హోటల్లో ఉండి రహస్య ఒప్పందాలు కుదుర్చుకున్నాడని చెప్పారు. మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్ రావు, గాదరి కిషోర్ కుమార్‌తో కలిసి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఢిల్లీ మీటింగ్‌కు సంబంధించి ఓ పత్రిక తెలంగాణలో ఒకలా, ఏపీలో మరో హెడ్ లైన్ పెట్టారు. తెలంగాణలో జలవివాద కమిటీ అని, గోదావరి-బనకచర్లపై కమిటీ అని ఏపీ ఎడిషన్‌లో పెట్టారని చెప్పారు. తెలంగాణకు చేస్తున్న ద్రోహమేమిటో ఏదైనా ఇదొక్కటి చాలన్నారు.'రేవంత్ తెలంగాణ ప్రజలకు మోసం చేస్తున్నాడో, చంద్రబాబు ఏపీ ప్రజలకు ద్రోహం చేస్తున్నాడా ఈ వార్తపై చర్చతో తేలిపోవాలి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుపై బూతులు కాదు.. కాంగ్రెస్ నేతలు ఈ అంశంపై మాట్లాడాలి. తెలంగాణ సోయి, తెలంగాణ ఆత్మలేని వాళ్ల పాలన నడుస్తోందని తాము మొదట్లో చెబుతున్నది నిజమైంది. సీఎం ఎవరికి భయపడుతున్నాడో, ఎందుకు భయపడుతున్నాడో?. ఒక్క ఫోన్ కాల్‌కు భయపడుతాడా? . తెలంగాణ ప్రజలు రేవంత్‌కు అధికారం ఇచ్చింది చీకటి ఒప్పందాలు చేసుకోవడానికా?. బనకచర్లపై ఇంత పచ్చి అబద్ధం మాట్లాడిన రేవంత్‌కు సీఎం పదవిలో కొనసాగే అర్హత లేదు. అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌కు డిమాండ్ చేయకుండా నిన్నటి మీటింగ్‌కు సీఎం ఎందుకు వెళ్లాల్సి వచ్చింది?. నీ ఒక్కడి పదవి కోసం కోట్లాది ప్రజల హక్కులను బలి పెడతావా?. ఎందుకు భయపడుతున్నావ్ రేవంత్ రెడ్డి, మళ్లీ జైలుకు వెళ్లాల్సి వస్తుందని భయపడుతున్నావా?. తన తప్పును కప్పిపుచ్చుకునేందుకు రేవంత్ రెడ్డి మళ్లీ కేటీఆర్‌కు నోటీసు ఇచ్చి డైవర్షన్ రాజకీయాలకు తెర తీసే అవకాశం ఉంది.సీఎం చేసిన ద్రోహానికి తెలంగాణ వాదుల రక్తం మరిగిపోతోంది. వెనుకటి కాలంలో రాజులు ద్రోహులుగా ఉ




ండే వారు. స్వతంత్ర పోరాటంలో కూడా ద్రోహం చేసిన వారు ఉన్నారు. ఇప్పుడు తెలంగాణకు రెండో ముఖ్యమంత్రి అయ్యి ప్రజలకు ద్రోహం చేస్తున్నారు. మీడియా రూపాలను తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలి. గోదావరి నదిని ఏపీకి తాకట్టు పెట్టిన సీఎం రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలి. కాళేశ్వరం, మేడిగడ్డ దగ్గర పంపులు ఆన్ చేయకుండా గోదావరి జలాలను కిందకు వదిలే కుట్రను రేవంత్ ఇప్పటికే విజయవంతంగా అమలు చేస్తున్నారు. చంద్రబాబుకు వంత పాడుతూ బీజేపీ నేతలు తెలంగాణకు ద్రోహం చేస్తున్నారు. బాధ్యత కలిగిన నాయకులు ప్రతి అక్షరాన్ని జాగ్రత్తగా వాడాలి. జ్ఞానం లేని వాళ్లే గోదావరిపై హక్కులు ఏపీకి కట్టబెట్టే విధానం సమర్థిస్తూ మాట్లాడుతారు. చంద్రబాబు సహాయకులు రాసిచ్చిన స్క్రిప్టును రేవంత్ చదువుతున్నారు. రేవంత్ గురువులు మోదీ, చంద్రబాబు. వారు చెప్పినట్టు నడుచుకుంటున్నారు. ఏడాదిలో రాహుల్‌ను కలవలేదు కానీ, వారిద్దరినీ రేవంత్ ఎన్నో సార్లు కలుస్తున్నారు. రాయలసీమకు నీళ్లిచ్చే ప్రణాళికను కేసీఆర్ చెప్పినట్టు ఇప్పటికీ అమలు చేయవచ్చు. రేవంత్ తీరు దొంగే దొంగ అని అరిచినట్టు ఉంది. రాహుల్ గాంధీకి మూటలు పంపినా మాకు అభ్యంతరం లేదు. కానీ నీళ్ల విషయంలో రేవంత్ తెలంగాణకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం' అని జగదీష్ రెడ్డి హెచ్చరిక.

## తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు.. బీఆర్ఎస్ సైలెన్స్‌పై కవిత కౌంటర్

హైదరాబాద్: తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశమై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్‌పై ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ సరైనదే అని కవిత చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై కూడా కవిత ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఎమ్మెల్సీ కవిత తాజాగా మీడియా చిట్ చాట్‌లో మాట్లాడుతూ..'బీసీ రిజర్వేషన్‌పై ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కరెక్టే. బీఆర్ఎస్ నాయకులు ఆర్డినెన్స్ వద్దని చెప్పడం సరికాదు. బీఆర్ఎస్ వాళ్ళు నా దారికి రావాల్సిందే. నాలుగు రోజులు టైం తీసుకుంటారేమో అంతే. 2018 చట్ట సవరణ చేసి ఆర్డినెన్స్ తేవడం సబబే. నేను న్యాయనిపుణులతో చర్చించిన తర్వాతే ఆర్డినెన్స్‌కు సపోర్ట్ చేశాను. అలాగే, తీన్మార్ మల్లన్న నాపై చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ నాయకులు స్పందించకపోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. ఒక ఎమ్మెల్సీ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లనను నేను జనాభా లెక్కల నుంచి తీసివేశాను అన్నారు. ఆయన ఎవరో నాకు తెలియదు' అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.



**కమీషన్ల కోసమే బనకచర్ల..**

అనంతరం, బనకచర్లపై చర్చకు తాను వెళ్లనని సీఎం రేవంత్ రెడ్డి మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు. నిన్నటి డిల్లీ సమావేశంలో ఎజెండాలో మొదటి అంశమే బనకచర్ల. ముఖ్యమంత్రి, మంత్రి ఉత్తమ్ సిగ్గులేకుండా గోదావరి జలాలను చంద్రబాబు చేతిలో పెట్టారు. బనకచర్లపై చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి బుకాయిస్తున్నాడు. తెలంగాణ హక్కులను కాలరాసిన నాన్ సీరియస్ ముఖ్యమంత్రి తన పదవి రాజీనామా చేయాలి. బనకచర్ల వల్ల ఆంధ్రా ప్రజలకు ఏం లాభం లేదు. కాంట్రాక్టర్లు, కమిషన్ల కోసం బనకచర్ల కడుతున్నారు. ముఖ్యమంత్రి మెగా కంపెనీ వాటా కోసమే డిల్లీకి వెళ్లారు. చంద్రబాబు ఎజెండాలో భాగంగానే సీఎం డిల్లీకి వెళ్ళాడు. బనకచర్ల ఆపకపోతే న్యాయపోరాటం చేస్తాం.సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చంద్రబాబును ఎదుర్కొని సన్మానం చేశారు. సిగ్గులేకుండా బనకచర్ల ప్రాజెక్టును చంద్రబాబుకు అప్పనంగా అప్పగించారు. రేవంత్ రెడ్డి బనకచర్లపై బుకాయిస్తున్నారు. ఆయనకు పాలించే హక్కు లేదు. తక్షణమే సీఎం పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి. నాలుగు విజయాలు సాధించామని సీఎం రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారు. కృష్ణానది బోర్డును అమరావతిలో పెట్టడం అనేది ఏపీ విభజన చట్టంలో ఉంది. తెలంగాణ ప్రజల హక్కులను చంద్రబాబు కాళ్ల దగ్గర తాకట్టుపెట్టారు.

**బాబుకు బహుమతిగా గోదావరి నీళ్లు..**

పార్లమెంట్ సమావేశాలు జరగబోతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలి. తన స్కూల్ బీజేపీ, కాలేజీ టీడీపీ, ఉద్యోగం కాంగ్రెస్‌లో అని సీఎం చెప్తుంటారు. ముఖ్యమంత్రి ఇంకా కాలేజీలోనే ఉన్నానని అనుకుంటున్నారు.అందుకే గోదావరి నీళ్లను చంద్రబాబుకు గిఫ్టుగా ఇచ్చారు. తుపాకుల గూడెం నుంచి నదుల అనుసంధానం జరిగితే తెలంగాణ, ఆంధ్రాకు న్యాయం జరుగుతుంది. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు బనకచర్లపై అసలు చర్చ జరగలేదు. కొప్పుల ఈశ్వర్ స్వయంగా బొగ్గుగని కార్మికుడు.. వారికి బొగ్గుగని కార్మిక సంఘం బాధ్యతలు అప్పగించడాన్ని స్వాగతిస్తున్నా' అంటూ కామెంట్స్ చేశారు.

## ఎనిమిదోసారి క్లీన్ సిటీగా నిలిచిన ఇండోర్..



న్యూఢిల్లీ,దేశంలోనే అత్యంత స్వచ్ఛమైన నగరంగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ నగరం మరోసారి మొదటి స్థానంలో నిలిచింది. స్వచ్ఛ నగరాల జాబితాలో ఇండోర్ తొలి స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇలా ఈ నగరం మొదటి స్థానంలో నిలవడం ఇది ఎనిమిదోసారి కావడం విశేషం. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముఇవాళ ఆ నగరానికి స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డును అందజేశారు. ఇక రెండో స్వచ్ఛమైన నగరంగా సూరత్, మూడో స్థానంలో ముంబై మహా నగరం నిలిచింద్.కేంద్ర ప్రభుత్వం వివిధ కేటగిరీల్లో 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులు ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. స్వచ్ఛ సర్వేక్షణ్ 2024%-%25 అవార్డులను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఇవాళ ప్రదానం చేశారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన వేడుకల్లో 'స్వచ్ఛ' జాబితాలో నిలిచిన నగరాలకు అవార్డులను ప్రదానం చేశారు. కేంద్రం ప్రకటించిన ఈ స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో ఏపీలోని ఐదు నగరాలకు చోటు దక్కింది. విశాఖపట్నం జాతీయస్థాయిలో స్పెషల్ కేటగిరీ మినిస్టీరియల్ అవార్డు దక్కించుకుంది. రాజమహేంద్రవరానికి రాష్ట్రస్థాయిలో మినిస్టీరియల్ అవార్డు లభించింది. స్వచ్ఛ సూపర్‌లీగ్ సిటీస్ విభాగంలో విజయవాడ, తిరుపతి, గుంటూరు ఎంపికయ్యాయి.

## సింగూరు డ్యామ్ నుంచి నీటిని విడుదల చేసిన మంత్రి దామోదర



సంగారెడ్డి : సింగూరు డ్యామ్ నుంచి మంత్రి దామోదర రాజనర్సింహ నీటిని విడుదల చేశారు. సింగూరు ఎడమ కాలువ నుంచి సాగు కోసం 100 క్యూసెక్కుల నీటిని మంత్రి విడుదల చేశారు. రెండు పంటల క్రాప్ హాలిడే తర్వాత నీటిని విడుదల చేశారు. సింగూరు ఎడమ కాలువ మరమ్మతుల నేపథ్యంలో రెండు పంటలకు అధికారులు క్రాప్ హాలిడే ప్రకటించారు. రైతులు పంట సాగుకు ఇబ్బందుల దృష్ట్యా మంత్రి దామోదర్ రాజనర్సింహ నీటిని విడుదల చేశారు.

**హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట..**

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. గతంలో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఆయనపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును హైకోర్టు రద్దు చేసింది. 2016లో హౌసింగ్ సొసైటీ స్థలాన్ని అక్రమించేందుకు ప్రయత్నించారని పెద్దిరాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేయగా, రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, మరో వ్యక్తి లక్ష్మయ్యలపై కేసు నమోదైంది. పెద్దిరాజు ఫిర్యాదుతో గచ్చిబౌలి పోలీసులు ఎస్సీ, ఎస్టీ నిర్బంధ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలంటూ 2020లో రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.గత నెల 20న ఇరువైపుల వాదనలు పూర్తవగా, న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది. న్యాయస్థానం తుది ఉత్తర్వులు నేడు వెలువరించింది.

## సోమవారం నుంచి పార్లమెంట్ సమావేశాలు.. 8 బిల్లులు ప్రవేశపెట్టే ఛాన్స్

న్యూఢిల్లీ,పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు సమయం ఆసన్నమైంది. సోమవారం (జూలై 21) నుంచి ప్రారంభం కానున్నాయి. ఈసారి సమావేశాలు హాట్ హాట్‌గా సాగే పరిస్థితులు కనిపిస్తున్నాయి.పహల్గామ్ ఉగ్ర దాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ అంశాలను లేవనెత్తేందుకు ప్రతిపక్షాలు వ్యూహాలు రచిస్తున్నాయి. వాస్తవంగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కానీ అందుకు అధికార పార్టీ నిరాకరించింది. ఇక బీహార్ ఎన్నికల ముందు ఈసీ చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌పై కూడా సభలో కాంగ్రెస్ లేవనెత్తే అవకాశం ఉంది.ఇక ఈ సమావేశాల్లో ఎనిమిది బిల్లులు ప్రవేశపెట్టాలని కేంద్రం కసరత్తు చేస్తోంది. ఆదాయపు పన్ను సంస్కరణ, క్రీడా పాలన, భూ వారసత్వ సంరక్షణతో సహా 8 బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఇక మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు కోసం ప్రభుత్వం ఉభయ సభల ఆమోదాన్ని కోరనుంది. ఫిబ్రవరి 13, 2025న రాష్ట్రపతి జారీ చేసిన ప్రకటన ద్వారా మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన అమల్లోకి వచ్చింది. ఇక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సిట్టింగ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై పార్లమెంటులో అభిశంసన తీర్మానం కూడా ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అలాగే నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లు, జియోహెరిటేజ్ సైట్స్, జియో రెలిక్స్(సంరక్షణ, నిర్వహణ)



బిల్లు, మైన్స్ అండ్ మినరల్స్(అభివృద్ధి, నియంత్రణ) సవరణ బిల్లు, నేషనల్ యాంటీ డోపింగ్(సవరణ) బిల్లు, మణి పూర్ వస్తువులు, సేవల పన్ను(సవరణ) బిల్లులు ప్రవేశపెట్టే ఛాన్సుంది.జూలై 21న ప్రారంభమయ్యే సమావేశాలు ఆగస్టు 21 వరకు జరగనున్నాయి. వాస్తవానికి ఈ సమావేశాలు ఆగస్టు 12 వరకే నిర్వహించాలని అనుకున్నారు. కానీ తర్వాత ఆగస్టు 21 వరకు పొడిగించారు. అధికార-ప్రతిపక్షాలు వ్యూహాలు, ప్రతి వ్యూహాలు రచిచూస్తున్నాయి. ప్రతిపక్షాన్ని ధీటుగా ఎదుర్కొనేందుకు అధికార పార్టీ సిద్ధపడుతోంది.

## దానం రాజీనామా ప్లాన్ ?

హైదరాబాద్,తెలంగాణ రాజకీయాలు ఆసక్తికర మలుపులు తిరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ తరపున గెలిచి కాంగ్రెస్ తరపున ఎంపీగా పోటీ చేసిన దానం నాగేందర్ రాజీనామా చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇతర ఎమ్మెల్యేలు తాము పార్టీ ఫిరాయించలేదని వాదిస్తున్నారు. దాన్ని బీఆర్ఎస్ నిరూపించలేదు. కానీ దానం నాగేందర్ మాత్రం కాంగ్రెస్ తరపున పోటీ చేశారు కాబట్టి ఆయన రాజీనామా చేయక తప్పని పరిస్థితి ఏర్పడుతోంది. ఇప్పుడు రాజకీయాలు కూడా కలసి వస్తున్నాయి కాబట్టి రాజీనామా చేయడం ద్వారా మంత్రి పదవిని టార్గెట్ గా పెట్టుకోవాలని డిసైడయినట్లుగా చెబుతున్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక జరగాల్సి ఉంది. దాంతో పాటు ఖైరతాబాద్ ఉపఎన్నిక జరిగేలా చూసుకునేందుకు దానం రెడీ అయ్యారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఆయన రాజీనామా చేసి.. రెండు స్థానాల బాధ్యతల్ని తీసుకుని.. రెండింటిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామన్న ఆఫర్ కాంగ్రెస్ నుంచి వచ్చినట్లుగా తెలుస్తోంది. అందుకే ఇటీవల ఆయన మళ్లీ బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. ఈ రెండు స్థానాల్లో దానం బాధ్యతలు తీసుకుంటే కాంగ్రెస్ పార్టీకి మరింత అడ్వాంటేజ్ అవుతుంది. ఆయనకు ఈ రెండు చోట్ల మంచి పట్టు ఉంది.దానం నాగేందర్ మంత్రి పదవి మీద గురి పెట్టారు. అందు కోసం ఆయన దేనికైనా సిద్ధంగా ఉన్నారు. అధికార పార్టీ అడ్వాంటేజ్ తో పాటు.. గ్రేటర్ లో బీఆర్ఎస్ రాజకీయాల కారణంగా ఆ పార్టీకి ఆదరణ తగ్గిపోయిందని



నమ్ముతున్నారు. ఆ పార్టీ ప్లేస్ లో ప్రత్యర్థిగా బీజేపీ రంగంలో ఉంటుంది. ఆ రెండు పార్టీల మధ్య ఓట్లు చీలిపోతాయి. ఎలా చూసినా కాంగ్రెస్ పార్టీకి ప్లస్ పాయింట్ కనిపిస్తోందని అందుకే దానం .. రాజీనామాకు సిద్ధమవుతున్నారని భావిస్తున్నారు. డైనమిక్ రాజకీయాలు చేయడంలో రేవంత్ రెడ్డికి ప్రత్యేక శైలి ఉంటుంది. ఇద్దరూ కలిసి.. గ్రేటర్ లో రాజకీయాలు మార్చాలనుకుంటే.. దూకుడుగా ఉంది. గ్రేటర్ ఎన్నికలు కూడా ఇద్దరు నేతలకు కీలకమే.

## ఎన్నికల వేళ బీహార్ సీఎం కీలక ప్రకటన



పాట్నా: బీహార్ (బీహార్)లో ఎన్నికల వేడి మొదలైంది. ఈ ఏడాది చివరికల్లా రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తారు (బీహార్ అసెంబ్లీ పోల్). దీంతో అన్ని ప్రధాన పార్టీలు ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాయి. ఇక ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న నితీశ్ కుమార్ (నితీష్ కుమార్) ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో మరోసారి అధికారాన్ని నిలబెట్టుకోవాలని భావిస్తున్నది. ఈ ఓటర్లను ఆకట్టుకునేందుకు వరాల జల్లు కురిపిస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్లు, పింఛన్లు వంటి కీలక హామీలు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా సీఎం నితీశ్ కుమార్ మరో కీలక సమాచారం.125 యూనిట్ల లోపు కరెంటు (ఉచిత విద్యుత్) బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అందుబాటు ధరల్లోనే విద్యుత్‌ను అందించడం జరిగింది. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. గృహ వినియోగదారుల 125 యూనిట్ల వరకూ ఎలాంటి ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిసింది. ఆగస్టు 1 నుంచి ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ లెక్కన జులై నెల కరెంటు బిల్లు కూడా చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని 1.67 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని సీఎం.

## సంపాదకీయం

శుక్రవారం 18-07-2025

# ప్రజాస్వామ్యంపై దాడి

జమ్ముకాశ్మీర్ స్వాతంత్ర్య సమర యోధులకు నివాళు లర్పించేందుకు వెళ్లిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని సైతం కేంద్ర దళాలు అడ్డుకోవడం గర్హనీయం. అమరవీరులను స్మరించుకునే రోజున ముఖ్యమంత్రితోపాటు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, ఎమ్మెల్యే మహ్మద్ యూసుఫ్ తరిగామి, అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు బయటకు రాకుండా గృహ నిర్బంధం చేయడం, అమరవీరుల త్యాగాలకు గుర్తుగా ఉన్న నక్షబంద్ సాహిబ్ సమాధి వద్దకు వెళ్లకుండా భారీ స్థాయిలో పోలీసులను మోహరించి అడ్డుకునేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటు. గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్ల ద్వారా ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిరంకుశంగా వ్యవహరించడం కేంద్ర ప్రభుత్వానికి నిత్యకృత్యమైంది. ప్రజలచే ఎన్నికైన ప్రభుత్వాలు పనిచేయకుండా అడుగడుగునా అడ్డుకుంటోంది. 1931 జులై 13న డోగ్రా మహారాజు హరిసింగ్ దుర్మార్గపు పాలనను వ్యతిరేకిస్తూ ఆందోళన చేసిన వారిపై ఆర్మీ అమానుషంగా కాల్పులు జరిపి, 22 మందిని పొట్టనపెట్టుకుంది. మరో 40 మంది తీవ్ర గాయాల పాలయ్యారు. ఆ దారుణాన్ని, నాటి అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఏటా జులై 13న శ్రీనగర్‌లోని వారి సమాధుల వద్ద నివాళులర్పించడం ఆనవాయితీ. 2019 ఆగస్టులో భారీ ఎత్తున సైన్యాన్ని మోహరించి, సమాచార, సాంకేతిక వ్యవస్థను స్తంభింపజేసి, జమ్ముకాశ్మీర్ రాష్ట్ర హోదాను, రాజ్యాంగంలో 370, 35 (ఎ) అధికరణలను రద్దు చేసిన కేంద్రం నిర్వాకం ప్రపంచానికి ఎరుకే! ఆ తరువాత జులై 13వ తేదీన అమరవీరుల దినోత్సవం సెలవును రద్దు చేసింది. ప్రాణాలు కోల్పోయిన వారంతా అమరవీరులు కారని, అల్లరి మూకలని పేర్కొంటూ అవమానపరిచింది. వారి హత్యకు బాధ్యుడు మాత్రమే గాక, భారతదేశంలో భాగం కావడాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన మహారాజా హరిసింగ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించడం ద్వారా జమ్ము కాశ్మీర్ ప్రజలతోపాటు దేశ ప్రజల మనోభావాలను కేంద్రం గాయపరిచింది. ఆరేళ్లయినా రాష్ట్ర హోదా పునరుద్ధరించకుండా, తమ చెప్పు చేతల్లో ఉండి సంఘ్ పరివార్ అజెండాను ముందుకు తీసుకెళ్లేలా లెఫ్టినెంట్ గవర్నర్ల ద్వారా సమాంతర పాలన సాగిస్తోంది. పహల్గాం లాంటి ఉగ్రదాడిని ఎదుర్కోవడంలో కేంద్ర హోం మంత్రిత్వశాఖ నేతృత్వంలో పనిచేసే పోలీసులు పూర్తిగా విఫలమయ్యారు. అదే సమయంలో కాశ్మీర్ ప్రజలను నిత్యం అనుమానించే, వేధించే చర్యలు ఏళ్లతరబడి కొనసాగుతూనే ఉన్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో అదృశ్యమైన ముగ్గురు యువకులు హత్యకు గురవడాన్ని నిరసిస్తూ ఆందోళన చేసిన మహిళలను డివిఎస్పి స్థాయి అధికారి ఒకరు కాళ్లతో తన్నుతూ, దుర్భాషలాడుతున్న వీడియో పోలీసు దుర్మార్గాలను కళ్లకు కట్టేదే. రాష్ట్ర శాసన సభకు, ముఖ్యమంత్రికి ఉన్న అధికారాలు పరిమితం చేసేసి పాలన చేతుల్లోకి తీసుకుంటున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాలి. పోలీసులు, ఎసిబి, జైళ్లు, ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు%ొ% ఇలా అనేక అధికారాలు ఎల్‌జికి కట్టబెట్టడం అంటే కేంద్ర హోం శాఖ నిర్వహించడం నిరంకుశ చర్య. ప్రజల చేత ఎన్నికైన ముఖ్యమంత్రికి, మంత్రివర్గానికి అమరవీరులకు నివాళులర్పించేందుకు అనుమతించకపోవడం, బిజెపియేతర రాజకీయ పార్టీల నేతలందరి నివాసాలకు తాళాలు వేయడం, రెండోరోజు కూడా సమాధుల ప్రవేశ మార్గాన్ని మూసివేయడం, గోడ దూకి అక్కడికి వెళ్లిన సిఎంపైన పోలీసులతో దాడి చేయించడం నిరంకుశత్వానికి పరాకాష్ట. ప్రజల మనోభావాలతో ఆడుకోవడం మాని అమరవీరుల దినోత్సవం నాడు సెలవును పునరుద్ధరించాలి. జమ్ముకాశ్మీర్ ప్రజల, ప్రజాస్వామ్య హక్కులను గౌరవించి, రాష్ట్ర హోదా తక్షణం పునరుద్ధరించి రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని అధికారాలు అప్పగించాలి. సిఎంపై, నేతలపై, ప్రజలపై దాడి చేయించినందుకు లెఫ్టినెంట్ గవర్నర్ క్షమాపణ చెప్పాలి. ఆ దిశగా కేంద్రం మెడలు వంచేందుకు ప్రజా ఉద్యమాలు మరింత ప్రజ్వరిల్లాలి.

# రుణభారంతో దేశం కుదేలు



న్యూఢిల్లీ,భారతదేశం గత దశాబ్దకాలంలో అనేక ఆర్థిక సంస్కరణలు, సామాజిక పథకాలు, రాజకీయ మార్పులను చవిచూసింది. కేంద్రంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశ ఆర్థికవృద్ధి, ఉపాధి కల్పన, సామాజిక సంక్షేమం వంటి అంశాలపై ఎన్నో వాగ్దానాలు చేసింది. అయితే, ఇటీవలి ఆర్థిక నివేదికలు, సామాజిక వాస్తవాలు సామాన్య పౌరుడి జీవితంలో పెరిగిన అప్పుల భారాన్ని, ఆర్థిక సంక్షోభాన్ని స్పష్టంగా వెల్లడిస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఇటీవల విడుదల చేసిన ఫైనాన్షియల్ స్టెబిలిటీ రిపోర్ట్- 2025 ప్రకారం, దేశంలోని ప్రతి పౌరుడిపై సగటున రూ. 4.8 లక్షల అప్పు ఉంది. ఇది గత రెండేళ్లలో రూ. 90,000 మేర పెరిగింది. ఈ గణాంకాలు సామాన్యుడి జీవన పరిస్థితులు ఎంత దిగజారాయో చాటుతున్నాయి.ఆర్‌బిఐ నివేదిక ప్రకారం, 2023 మార్చిలో ఒక్కో పౌరుడిపై అప్పు రూ. 3.9 లక్షలుగా ఉండగా, 2025 మార్చి నాటికి ఇది రూ. 4.8 లక్షలకు చేరింది. ఈ రూ. 90,000 పెరుగుదల సామాన్యుడి ఆర్థిక ఒత్తిడిని సూచిస్తుంది. దేశ జిడిపిలో అప్పుల వాటా 41.9 శాతంగా ఉంది. ఇందులో గృహ రుణాలు 29 శాతం. క్రెడిట్ కార్డులు, వ్యక్తిగత రుణాలు, మొబైల్ ఇఎంఐలు 54.9 శాతం వాటాను కలిగి ఉన్నాయి. మరో ఆందోళనకర అంశం ఏమిటంటే, లోన్- టు-వాల్యూ (ఎల్‌టివి) రేషియో 70 శాతానికి పైగా ఉండటం. ఇది రుణాల రికవరీని కష్టతరం చేస్తుంది. అంతేకాక, 25 శాతం రిటైల్ రుణాలు సురక్షితం కానివిగా గుర్తించారు. ఇది ఆర్థిక వ్యవస్థలో అస్థిరతను సూచిస్తుంది.ఫోర్బ్స్ నివేదిక ప్రకారం, దేశంలో సగటు తలసరి ఆదాయం రూ. 2.16 లక్షలు మాత్రమే. అంటే, సామాన్యుడి అప్పు అతని ఆదాయం కంటే రెండింతలకు పైగా ఉంది. ఈ అసమతుల్యత సామాన్య పౌరుడు తన రోజువారీ జీవన అవసరాల కోసం అప్పులపై ఆధారపడుతున్నాడని స్పష్టం చేస్తుంది. ఆర్‌బిఐ గణాంకాలు చెప్పేది ఏమిటంటే 55% అప్పులు, ఆస్తుల సృష్టికి కాకుండా, కేవలం జీవన ఖర్చుల కోసమే తీసుకోబడుతున్నాయి. క్రెడిట్ కార్డుల వాడకం, వ్యక్తిగత రుణాలు, ఇఎంఐలు ఈ ధోరణికి ప్రధాన కారణాలుగా ఉన్నాయి. సామాన్యుడు అప్పుల ఊబిలో కూరుకుపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. మొదటిది, నిత్యావసర వస్తువుల ధరలు గత 11 ఏళ్లలో దాదాపు 300 శాతం పెరిగాయి. ఆహారం, ఇంధనం, గృహ ఖర్చులు, విద్య, వైద్యం వంటి అంశాలు సామాన్యుడికి భారంగా మారాయి.రెండవది, ద్రవ్యోల్బణం పెరిగినా, వేతనాలు దానికి అనుగుణంగా పెరగలేదు. చాలీచాలని జీతాలతో కుటుంబ ఖర్చులను భరించలేక, ప్రజలు అప్పులపై ఆధారపడుతున్నారు. మూడవది, నైపుణ్యానికి తగిన ఉపాధి అవకాశాలు తగ్గాయి. యువతలో నిరుద్యోగం రేటు గత కొన్నేళ్లలో గణనీయంగా పెరిగింది, ఇది ఆర్థిక అస్థిరతకు దారితీస్తోంది. ఈ పరిస్థితుల్లో, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొన్ని పథకాలు- ఉదాహరణకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పిఎంఎవై), ఆయుష్మాన్ భారత్- పేదలకు సహాయం చేసే లక్ష్యంతో రూపొందించబడ్డాయి. అయితే, ఈ పథకాలు అమలులో లోపాలు, అవగాహన లేమి లేదా అర్హత సమస్యల వల్ల సామాన్యుడికి పూర్తి ప్రయోజనం చేకూరడం లేదు.ఉదాహరణకు, పిఎంఎవై కింద గృహ రుణాలపై సబ్సిడీలు అందుతున్నప్పటికీ అర్హత నిబంధనలు, దరఖాస్తు ప్రక్రియలు సంక్లిష్టంగా ఉండటం వల్ల చాలా మంది ఈ ప్రయోజనాలను పొందలేకపోతున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ వంటి విమర్శకులు, మోడీ ప్రభుత్వం గత 11 ఏళ్లలో సామాన్యుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో విఫలమైందని ఆరోపిస్తున్నారు. అచ్చేదిన్ నినాదంతో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం, వాస్తవానికి ప్రజలను అప్పుల ఊబిలోకి నెట్టిందని వాదిస్తున్నారు. ఒక వైపు సామాన్యులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే, ప్రభుత్వానికి సన్నిహిత వ్యాపార వేత్తలు మాత్రం అపార సంపదను సృష్టించుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. ఉదాహరణకు, ఐటి హార్డ్‌వేర్, బయో టెక్నాలజీ రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు, ప్రోత్సాహకాలు అందిస్తున్నప్పటికీ ఈ ప్రయోజనాలు ప్రధానంగా కార్పొరేట్ రంగానికే చేకూరుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆర్థిక సంక్షోభాన్ని తగ్గించడానికి, ప్రభుత్వం కొన్ని కీలక చర్యలు తీసుకోవాలి. మొదట ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాలి.నిత్యావసర వస్తువుల ధరలను స్థిరీకరించడం అత్యవసరం. రెండవది, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలి. మూడవది, రుణాల విషయంలో పారదర్శకత, సురక్షిత రుణవిధానాలను అమలు చేయాలి. అంతేకాక సామాన్యులకు విద్య, వైద్యం, గృహసౌకర్యాలు అందించే పథకాలు సులభతరం చేయాలి. తద్వారా వారు అప్పులపై ఆధారపడకుండా ఉండగలరు. మోడీ పాలనలో దేశం కొన్ని రంగాల్లో పురోగతి సాధించినప్పటికీ, సామాన్యుడి జీవనపరిస్థితులు మాత్రం ఆశాజనకంగా లేవు. పెరిగిన అప్పుల భారం, ద్రవ్యోల్బణం, ఉపాధి అవకాశాల కొరత వంటివి పేద, మధ్యతరగతి ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఆర్థిక స్థిరత్వం, సామాజిక సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే సామాన్యుడి జీవితం మరింత కష్టాల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉంది.

## దక్షిణాయనం ప్రారంభం

తిరుమల,ఇంగ్లీష్ క్యాలెండర్ ప్రకారం ప్రతి జనవరి 15 నుండి జూలై 15 వరకు ఉత్తరాయణం అని జూలై 16 నుండి జనవరి 14 వరకు ఉండే కాలాన్ని దక్షిణాయణం అని అంటారు.ఖగోళ శాస్త్ర పరంగా చూస్తే సూర్యుడి గమనంలో కలిగిన మార్పులే ఉత్తరాయణ, దక్షిణాయనాలు. 'అయనం' అంటే ప్రయాణం అని అర్థం. దక్షిణాయనం అంటే దక్షిణ దిశగా ప్రయాణం చేయడమనే అర్థం వస్తుంది. సూర్యుడు తూర్పు దిశలో ఉదయిస్తాడని మనకు తెలుసు. కానీ మనం సూర్యోదయాన్ని గమనిస్తే, అది సరిగ్గా తూర్పు దిశలో జరగదు.

# ఎరువుల కోసం పడిగాపులు



హైదరాబాద్,రాష్ట్రంలో ఎరువుల కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. ఉమ్మడి రాష్ట్రంలో అనుభవించినటువంటి రైతుల కష్టాలు స్వరాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ మొదలయ్యాయని చెప్పకనే చెప్పవచ్చు. యూరియా కోసం రైతులు బారులు తీరుతున్న పరిస్థితి రానే వచ్చింది. సరిపడినంత యూరియా లేదని ఒక్కొక్కరికి కేవలం రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నారు అధికారులు.రైతులు చేసేది ఏమీ లేక ప్రైవేటు డీలర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి దాపురించింది. రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న ఎరువుల్లో కేంద్రం భారీగా కోత పెట్టింది. కాంగ్రెస్ సర్కారు ఏడాదిలోనే రైతులకు మళ్లీ ఎరువుల కరువు తెచ్చింది. సరఫరాపై చేతులెత్తేయడంతో యూరియా కోసం క్యూలో చెప్పులు, కుస్తీలు మొదటికొచ్చాయి. ఎంత తక్కువ ఎరువులు వాడితే అంత ప్రోత్సాహకాలు ఇస్తామంటూ స్పష్టం చేసింది. ఉమ్మడి పాలనలో ఎరువుల కోసం రైతులు పడ్డ గోసకు మాజీ సిఎం కెసిఆర్ చరమగీతం పాడారు.సాగు రెట్టింపైనా, ఎరువుల వినియోగం రెండింతలైనా ఎక్కడా కొరత లేకుండా చూసుకున్నారు. సీజన్‌కు ముందే ఎరువులు తెప్పించి జిల్లా కేంద్రాల్లో నిల్వ చేయించి వానలు కురియగానే రైతులకు అందించారు. కేంద్ర ప్రభుత్వం ఎరువుల సబ్సిడీని భారీగా తగ్గించింది. నత్రజని, భాస్వరం, పొటాషియం, సల్ఫర్ లకు ఇప్పుడు ఇస్తున్న సబ్సిడీకి భారీగా కోతలు పెట్టింది. 2023- 2024లో సబ్సిడీని తగ్గించడంతో పాటు 2023 జనవరి నుంచి ఏప్రిల్ కాలానికి సబ్సిడీని సైతం సవరించింది. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా ఎరువుల తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలు, ఇంధన ధరలు గణనీయంగా తగ్గడమే సబ్సిడీ కోతకు కారణమని పేర్కొంది. గత ఏడాది యూరియా ధర టన్నుకు 627 డాలర్లు ఉంటే ప్రస్తుతం 330 డాలర్లుగా ఉంది. అదే విధంగా డిఎపి గత ఏడాది 925 డాలర్లు కాగా, ఈ సంవత్సరం 540 డాలర్లకు తగ్గింది. నిరుడు కంటే ఈ ఏడు 42% మేరా తగ్గిందని చెప్పవచ్చు.డిఎపి ధర నిరుడు టన్నుకు 1030 డాలర్లకు పెరిగింది. పాస్పరిక్ యాసిడ్, అమోనియా ధరలు ఏడాది వ్యవధిలో 35% తగ్గాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది ఎరువులపై ఇచ్చే సబ్సిడీ నిధుల్లో కేంద్రం 22.25% కోత విధించింది. దీనికి ప్రధాన కారణం రాష్ట్రాలకు ఎరువుల కోటాను కుదించిన కేంద్రం రసాయనాల వాడకం తగ్గించాలంటూ ఆదేశాలు ఇచ్చింది. ఎంత తగ్గిస్తే అంత ఎక్కువ ప్రోత్సాహకాలు ఇస్తామని తెలిపింది. అందుకే అటు కేంద్రం, ఇటు రాష్ట్రం రైతులను మోసం చేస్తుందని చెప్పొచ్చు. గత యాసంగి పంట సీజన్‌కు నత్రజని, భాస్వరం, పోటాష్, సల్ఫర్ వంటి ఎరువులకు అక్టోబర్ 1, 2022 నుండి మార్చి 31, 2023 వరకు సబ్సిడీ కింద రూ. 51,875 కోట్లను కేటాయిస్తే, ఈసారి రూ. 22,303 కోట్లు కేటాయించింది. అనగా 57% కోత విధించింది. ఒకవైపు అంతర్జాతీయంగా ఎరువుల ధరలు తగ్గుతున్నప్పటికీ ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దాచిపెడుతున్నది. రైతుల్లో 95% చిన్న, సన్నకారు రైతులే ఉంటారు.వీరిపై ఎరువుల భారం పడకుండా చూసేందుకు ప్రభుత్వాలు ఎరువులను సబ్సిడీపై అందించాలి. కానీ కొన్ని సంవత్సరాలు పాలించినటువంటి కాంగ్రెస్, ఇప్పుడు పాలిస్తున్నటువంటి బిజెపి రైతులను పట్టించుకున్న పాపాన పోలేదు. సబ్సిడీలను ఎత్తివేయడం జరిగింది. కొన్ని ఏళ్లుగా దేశంలో సాగుభూమి విస్తీర్ణం పెరగడంతో వాణిజ్య పంటల సాగు కూడా పెరిగింది. తద్వారా రసాయన ఎరువుల వాడుకం కూడా పెరిగింది. సేంద్రియ సాగును ప్రోత్సహించే పిఎం ప్రణామ్ పథకాన్ని తీసుకువచ్చి ఇందులో యాసంగి సీజన్‌కు 57% కోత విధించడం మూలాన రైతులు ఇబ్బందిపడుతున్నారు. 2022- 2023 ఆర్థిక సంవత్సరంలో ఎరువులపై మొత్తంగా సబ్సిడీ రూ. 2.54 లక్షల కోట్లు ఉండగా, ఆర్థిక సంవత్సరం రూ. 1.75 లక్షల కోట్లకు తగ్గించినట్లు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కూడా సబ్సిడీని భారీగా తగ్గించింది. ఈ పథకం అమలు ద్వారా క్రమంగా ఎరువుల పంపిణీకి కోత పెట్టేందుకు ప్రోత్సహిస్తుందనే ఆరోపణలు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పరోక్షంగా సంకేతాలు ఇచ్చి ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సబ్సిడీ మొత్తాన్ని ఇతర అవసరాల కోసం కేటాయిస్తామని ఆశ చూపింది. ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు తెలంగాణలో భూగర్భ జలాలు పెరగడంతోపాటు కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు గత ప్రభుత్వ వ్యవసాయ సంక్షేమ చర్యలతో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం, పంటల ఉత్పత్తి బాగా పెరిగింది. గ్రామాల్లో ఎక్కడ చూసినా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ముందు, ఎరువుల షాపుల ముందు క్యూలైన్లు దర్శనమిస్తున్నాయి. ఎరువుల అవసరాలకు సంబంధించిన అంచనాలకు, వాస్తవ పంపిణీకి మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తున్నది.ఈ సీజన్‌లో అన్ని ఎరువులు కలిపి సుమారు 23 లక్షల టన్నులు అవసరమని ప్రభుత్వం అంచనా వేసింది. 2025 ఏప్రిల్ నుంచి జులై వరకు అన్ని ఎరువులు కలిపి 16.52 లక్షల టన్నుల మేర కంపెనీలు సరఫరా చేయాలి. ప్రస్తుతానికి 7.8 లక్షల టన్నుల ఎరువులను మాత్రమే సరఫరా చేసిన కంపెనీలు 8.72 లక్షల టన్నులకు కోతపెట్టాయి. ఇలాంటి పరిస్థితుల్లో సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచి రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తే రైతులు ఇబ్బందిపడే అవకాశం ఉంటుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో ఎరువుల ధరలు పెరుగుతున్నప్పటికీ ఆ భారాన్ని రైతులపై మోపట్లేదని, ఎరువుల ధరలు ఎంత మాత్రం పెంచట్లేదని మొసలి కన్నీరు కారుస్తున్నది కేంద్ర ప్రభుత్వం.ఫలితంగా ఎరువుల ధరలు తగ్గడంతో రైతులకు చేరాల్సిన ఆర్థిక ప్రయోజనం కేంద్ర ఖజానాకు మళ్లుతున్నట్టు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భారతీయ రైతులకు ఎరువుల ఉత్పత్తులు ప్రభావితం చేస్తున్న సమయంలో ఈ కోతలు వచ్చాయి. సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ డిమాండ్‌కు తగ్గ సప్లై లేక ప్రైవేటు డీలర్లను రైతులు ఆశ్రయించి ఎక్కువ డబ్బులు పెట్టి రసాయన ఎరువులను కొంటున్నారు. దీన్ని ఆసరాగా తీసుకున్నటువంటి ప్రైవేట్ డీలర్లు సైతం జింక్ బస్తా లేదా ఘంట గోలీలు కొంటేనే యూరియా ఇస్తామని పెట్టడం, లేనిచో ఎక్కువ ధరకు యూరియాను మార్కెట్లో అమ్ముకోవడం చేస్తున్నారు. అందుకే ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో యూరియా కోసం లైన్లు కట్టి నిలుచుకునేటువంటి పరిస్థితి దాపురించింది. కేంద్రం పెట్టినటువంటి ఆదేశాలతో రాష్ట్ర వ్యవసాయ శాఖ రసాయన ఎరువులలో చర్యలు చేపట్టాలని నిర్ణయించి, పచ్చరొట్ట, కంపోస్ట్ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని భావించింది. ఇప్పుడున్న ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి, సకాలంలో రైతులకు ఎరువులు అందించి, రైతులకు అన్యాయం జరగకుండా, అధిక దిగుబడి వచ్చేలా ఎరువుల కొరతను అధిగమించాలని ఆశిద్దాం.

## అమరావతి కోసం మరో 40వేల ఎకరాలు

అమరావతి,అమరావతి రాజధానిలో మరికొంత భూసేకరణ అవసరమని భావించి, ఇటీవల కేబినేట్‌లో తీర్మానించారు. మరో 40వేల ఎకరాలు సేకరించేందుకు అంగీకరించారు. దీంతో ఇప్పుడు రాజధాని గ్రామాల్లో అలజడి చెలరేగుతోంది. ఇప్పటికే భూములు ఇచ్చినరైతులకు ఎలాంటి ఆర్థిక ప్రతిఫలం దక్కలేదు. మళ్లీ భూములనగానే రైతుల్లో గుబులు మొదలయ్యింది. 40వేల ఎకరాలు అంటేమామూలు విషయం కాదు. అయితే రైతుల్లో ఉన్న వ్యతిరేకతను చల్లబరిచే ప్రక్రియను వేగవంతం చేశారు. భూమి లేని పేదలకు ఇస్తున్న పెన్షన్ల సంఖ్యను పెంచారు. రైతులకు ఇవ్వాల్సిన కౌలును ఒకటి- రెండు రోజుల్లో చెల్లించేలా ఏర్పాట్లు చేస్తున్నామని గ్రామాల్లో ప్రచారం చేశారు. అలాగే మెడికల్ క్యాంపులు, ఇతరత్రా కార్యక్రమాలూ చేపట్టారు. భూ సమీకరణ ప్రక్రియ చేపడుతున్నారా లేదా అనే అంశంపై సామాజిక మాధ్యమాల్లో వేర్వేరు రూపాల్లో ప్రచారం చేస్తున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటి కంపెనీల ఏర్పాటు- కోసం రెండోదశ భూసమీకరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పుడే సమీకరించాలా? లేదా కొంత కాలం వేచి ఉండాలా అనే ఆలోచనలో పడ్డట్లు- తెలిసింది. 20, 496 ఎకరాలు సమీకరణ కింద తీసుకోవాలని ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సిఆర్‌డిఏ అథారిటీ- సమావేశంలో నిర్ణయించిన సంగతి తెలిసిందే. దానిపై క్యాబినెట్లోనూ చర్చ జరిగింది. ఆమోదించిన సమయంలో ఎప్పుడు నోటిఫికేషన్ ఇవ్వాలనే అంశం నిర్ణయించలేదు. దీంతో పూలింగ్ ప్రక్రియను ప్రారంభించలేదు. ఇప్పటికే . పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అందరి కంటే ముందుగా అమరావతి మండల పరిధిలోని గ్రామాల్లో సమీకరణ ప్రక్రియపై రైతులతో సమావేశాలు నిర్వహించారు. అప్పట్లో రైతుల్లో పెద్దగా అవగాహన లేకపోవడంతో ఎమ్మెల్యే చెప్పారనే పేరుతో తలూపారు. ఈలోపు వారందరూ గత పూలింగ్ ఏరియాలో ఉన్న పరిస్థితులపై అధ్యయనం చేశారు. అనంతరం పూలింగ్‌కు భూములు ఇవ్వకూడదనే నిర్ణయానికి వచ్చారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి చేరడంతోపాటు- గతంలో సమీకరణకు ఇచ్చిన ప్రాంతంలో ప్లాట్లనే అభివృద్ధి చేయలేదనే అంశంపై పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అథారిటీ- ఆమోదం పొందినప్పటికీ ప్రభుత్వం ముందడుగు వేయడం లేదు. అమితు ప్రభుత్వానికి వీలైనప్పుడు ప్రక్రియ చేపడుతుందని అధికారులు తెలిపారు. నిర్దిష్ట కాలపరిమితి ఏమీ నిర్ధారించనందున ప్రభుత్వానికి వీలైన సమయంలో నిర్ణయం అమలు చేస్తుందని వివరించారు. సమీకరణ నిలిపేశారనే వార్తలు వస్తున్నాయని ప్రశ్నించగా పూలింగు నోటిఫికేషన్ విడుదల చేయకుండా నిలిపేయడం అనే ప్రశ్నే ఉత్పన్నం కాదని చెప్పారు.

## కలిసి ఉంటేనే కలదు బలం !

హైదరాబాద్,తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఇప్పుడు తన రాజకీయ జీవితంనే కాదు.. వ్యక్తిగత జీవితంలోనూ అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారు. తీన్మార్ మల్లన్నతో వివాదం తర్వాత ఆమెకు మద్దతుగా ఎవరూ రాలేదు. కాంగ్రెస్ నేతలు అటు కవితది%ొ% ఇటు మల్లన్నది ఇద్దరిదీ తప్పేనని వాదిస్తూ తెరపైకి వచ్చారు. బీఆర్ఎస్ నేతలు ఆ పని కూడా చేయలేదు. అసలు ఆ టాపిక్ పై స్పందించలేదు. కవిత మాత్రమే ఒంటరి పోరాటం చేస్తున్నారు. తనపై మల్లన్న చేసినవి హేయమైన మాటలని.. ఆయనపై చర్య తీసుకోవాల్సిందేనని అంటున్నారు.

### కవితకు కనిపించని మద్దతు

సాధారణంగా కవితపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే.. పరిస్థితులు సీరియస్ గా మారుతాయి. ఆ నేతపై విమర్శలు పెరగాలి. అనూహ్యంగా .. తీన్మార్ మల్లన్నపై అంత తీవ్రమైన వ్యతిరేక కామెంట్లు రాలేదు. ఆయన తన మాటల్ని సమర్థించుకున్నారు. కేసీఆర్ విడుదల చేసిన సామెతల పుస్తకంలోనే ఉందని నిరూపించుకున్నారు. కానీ సామెతల్ని వాడేటప్పుడు సమయం, సందర్భం కలిసి రావాలి.. లేకపోతే దురార్థాలు వచ్చేస్తాయి. ఇప్పుడు అదే జరిగింది. బాధితురాలిగా మారిన కవితకు.. సానుభూతి రావాలి ..కానీ రావడం లేదు. దీనికి కారణం పూర్తిగా సొంత దారిలో వెళ్తున్న ఆమె రాజకీయమే.

### కుటుంబమే బలం- వద్దనుకుంటే ఎలా ?

కల్వకుంట్ల కవితకు అసలు బలం కుటుంబం, బీఆర్ఎస్ పార్టీనే బలం. పార్టీని కూడా కుటుంబమే అనుకోవాలి. అలాంటి బలాన్ని కాదనుకుని కవిత సొంత రాజకీయాలు చేస్తున్నారు. కేటీఆర్ నాయకత్వాన్ని అంగీకరించబోనని ప్రకటించారు. కానీ కేసీఆర్ నాయకత్వంలో వచ్చే ఎన్నికల్లో స్వీప్ చేస్తామని చెబుతున్నారు. అయితే ఆమె మాటలు పార్టీ హైకమాండ్, తండ్రి అయిన కేసీఆర్ ను సంతృప్తి పరచలేకపోతున్నాయి. ఆయన కవితపై ఆగ్రహంతోనే ఉన్నారు. ఫామ్ హౌస్ తలుపులు తెరవడం లేదు. మాట్లాడటం లేదు కూడా. కేసీఆర్ విధానం తెలిసిన తర్వాత ఇతర పార్టీ నేతలెవరైనా భిన్నంగా ఎలా స్పందిస్తారు%ొ%?. అందుకే తీన్మార్ మల్లన్నతో వివాదంపై బీఆర్ఎస్ స్పందించలేదు. అంటే కవిత తన పార్టీ బలాన్ని%ొ% కుటుంబ బలాన్ని వదులుకున్నారు. ఒంటరిగా మారి రాజకీయంగా బలహీనపడ్డారు.

### కవితకు ఇప్పుడు దారేంటి ?

కవిత ఇప్పుడు చాలా దూరం ముందుకెళ్లారు. తెలంగాణ జాగృతిని విస్తృత పరిచారు. బీఆర్ఎస్ లోనే ఉన్నానని తాను చెబుతున్నారు కానీ..ఆ పార్టీ వాళ్ల అంగీకరించడం లేదు. కవితను పట్టించుకునేది లేదని జగదీష్ రెడ్డి లాంటి వాళ్లు చెబుతున్నారు. ఏ మాత్రం స్పందించకపోవడమే బీఆర్ఎస్ విధానం అనుకోవచ్చు. కానీ కవిత తమ పార్టీ బీఆర్ఎస్..తమ నాయకుడు కేసీఆర్ అంటున్నారు. ఇప్పుడు మళ్లీ కుటుంబంతో, పార్టీతో సత్సంబంధాలు పెంచుకోవాలంటే.. కవితనే తగ్గాల్సి ఉంటుంది. అలా తగ్గితే ఆమె రాజకీయాల నుంచి వైదొలగాలని షరతు పెట్టే అవకాశం ఉంది. అలాంటి పరిస్థితి రాకుండా చూసుకోవాల్సింది. కానీ సొంత రాజకీయం ప్రారంభించడంతో అందరి మద్దతు కోల్పోయారు. ఇక ఒంటరిగానే ముందుకెళ్లక తప్పని పరిస్థితి కవితకు కనిపిస్తోందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి.

## వెనక్కి వస్తుందా?

హైదరాబాద్,స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు 42 శాతం వరకూ పెంచాలని తెలంగాణ ప్రభుత్వం పట్టుదలగా ఉంది. చట్టపరమైన అన్ని అవకాశాలను పరిశీలించి.. ఎంతో కొంత అవకాశం ఉందని భావిస్తూ .. ఆర్డినెన్స్‌కు మొగ్గి చూపింది. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018లో సవరణలు చేసే ఆర్డినెన్స్ సిద్ధం చేసి రాజ్ భవన్‌కు పంపింది. గవర్నర్ సంతకం చేస్తే.. వెంటనే రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు నిర్వహించేయవచ్చు. న్యాయపరమైన సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంది. అయితే గవర్నర్ సంతకం పెడతారా లేదా అన్నదే సమస్య.ర్డినెన్స్ జారీ చేస్తే రాజ్యాంగపరమైన సమస్యలు వస్తాయని నిపుణులు ఇప్పటికే తేల్చారు. సుప్రీం కోర్టు రిజర్వేషన్ల మొత్తం పరిమితిని 50 శాతంగా నిర్దేశించింది. ఆర్డినెన్స్ జారీ చేస్తే తెలంగాణలో మొత్తం రిజర్వేషన్లు 70 శాతం దాటిపోతాయి. ఈ అంశం ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం ఇవ్వడంలో అడ్డంకిగా మారవచ్చని చెబుతున్నారు. అదే సమయంలో రాష్ట్రపతి ముందస్తు ఆమోదం అవసరమయ్యే విషయాలపై గవర్నర్ ఆర్డినెన్స్‌ను జారీ చేయరని భావిస్తున్నారు. గవర్నర్ పై ప్రభుత్వ ఒత్తిడి ఉంటే.. ఆయన న్యాయపరిశీలనకు పంపే అవకాశాలు కూడా ఉంటాయి.రాజ్ భవన్ నుంచి ఇప్పుడు బిల్లు బయటకు రావడమే అత్యంత కీలకం. గవర్నర్ సంతకంతో వస్తే.. ప్రభుత్వం సక్సెస్ అయినట్లే.

# దరఖాస్తులు పరిశీలించాక కొత్త కార్డులు

నిజామాబాద్,ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కొత్త రేషన్ కార్డులు 771 జారీ కానున్నాయి. పాత వాటితో పాటు, కొత్త కార్డుల్లో అదనంగా 1,73,388 మంది సభ్యులను చేర్చారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి కొత్త కార్డుల జారీ చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇది నిరంతర ప్రక్రియ. కొత్త కార్డుల పంపిణీ ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాల తర్వాత లబ్ధిదారులకు ఇస్తాం. ఇప్పటికే పత్రాలు వచ్చాయి. ఆన్‌లైన్‌లో వచ్చే అప్లికేషన్లను పరిశీలిస్తూ వెంటనే జారీ చేస్తున్నాం. ఇంకా జారీ చేస్తాం అని అన్నారు. నియోజకవర్గాల వారీగా మీటింగ్‌లు నిర్వహించి కొత్త కార్డులు పంపిణీ చేసే అవకాశముందని అధికారులు పేర్కొంటున్నారు. దీనిపై ఉన్నతాధికారుల నుంచి సమాచారం రావాల్సివుందని చెబుతున్నారు. సీఎం సందేశంతో కూడిన లేఖలు ఇప్పటికే డీఎస్‌వో ఆఫీసులకు చేరాయి. కార్డులతోపాటు–, లబ్ధిదారుల సంఖ్య పెరిగిన దృష్ట్యా బియ్యం కోటా పెరగనుంది. ఈ నెలలో కొత్తగా జారీ అవుతున్న కార్డులు, కొత్త సభ్యులకు సెప్టెంబర్ నెలలో రేషన్ బియ్యం ఇస్తారు. ఇప్పటికే ఆగస్టు నెల వరకు 3 నెలల కోటాను జూన్ లోనే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కొత్త కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ సర్కార్ కొత్త రేషన్ కార్డులతో పాటు–, ఇది వరకు ఉన్న కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లు చేర్చే ప్రక్రియ చేపట్టింది. గ్రామాలు, టౌన్‌లో ప్రజా పాలన మీటింగ్‌లు నిర్వహించి అప్లికేషన్లు స్వీకరించారు. దీంతో పాటే మీసేవలో అప్లికేషన్లు తీసుకున్నారు. గత కొన్ని నెలలుగా పాత రేషన్ కార్డుల్లో సభ్యులను చేర్చటం, కార్డుల జారీ ప్రక్రియ నిర్వహిస్తోంది. అప్లికేషన్లను వెరిఫికేషన్ చేసి అర్హులైన వారికి ఆన్ లైన్‌లో ఎంట్రీ చేసి కార్డులు ఇస్తారు. ఇప్పటికే కొత్త సభ్యులను పాత కార్డుల్లో చేర్చిన వారికి కూడా బియ్యం వచ్చాయి. చాలా మంది కొన్నేళ్లుగా రేషన్ కార్డుల కోసం, కొత్త సభ్యులను చేర్చటం కోసం మీసేవాతో పాటు, ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకున్నారు. గ్రామాలకు వచ్చే ప్రజాప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నవించారు. కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో కూడా తమకు రేషన్ కార్డులు ఇప్పించాలని వినతిపత్రాలు ఇచ్చారు. కొత్త కార్డులను జారీ చేయడంతో పాటు–, మెంబర్లను చేర్చడం పై గత ప్రభుత్వం దృష్టి సారించలేదు. దీంతో ప్రతి జిల్లాలో వేలాది సంఖ్యలో అప్లికేషన్లు ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి.

# జగన్ సాధించిందేంటి?

అమరావతి,చంద్రబాబు మేనిఫెస్టోని గుర్తుకు తెస్తూ.. అంటూ ఏపీలో వైసీపీ ఇంటింటి తలుపుతట్టే కార్యక్రమం చేపట్టింది. అయితే ఇందులో పెద్దనేతలెవరూ యాక్టివ్ గా పాల్గొనడం లేదు. ఇంటింటికీ వెళ్లి ప్రజల్ని కలిసి కూటమి మేనిఫెస్టో సరిగా అమలు కావడం లేదని చెప్పడం జగన్ ఉద్దేశం. కానీ ఆయన ఉద్దేశాల్ని ఆళ్ళి నేతలు పట్టించుకోలేదు. చోటా మోటా నేతలు మాత్రం క్యూఆర్ కోడ్ ఉన్న ప్లకార్డులు పట్టుకెళ్లి జనం దగ్గర నిలబడి ఫొటోలు తీసుకుని సోషల్ మీడియాలో అప్ లోడ్ చేసుకుంటున్నారు. గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కూడా గడప గడపకు వైసీపీ అనే తూతూమంత్రం కార్యక్రమం జరిగింది. ఇప్పుడిది దానికంటే ఘోరం. జనాల దగ్గరకు వెళ్లండి అంటూ అధినాయకుడు చెబుతున్నా, నాయకులకు ఆమాత్రం ఓపిక లేదు. దీంతో ఒకరకంగా జగన్ మోసపోయినట్లయింది.

ఏం చేయాలి..?

ఏపీలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ఎక్కడా అసంతృప్తి కనిపిస్తున్న దాఖలాలు లేవు. సూపర్ సిక్స్ లో ఒకటీ అరా పథకాలు ఇంకా పట్టాలెక్కలేదు కానీ, తల్లికి వందనంతో కుటుంబాలు ఫుల్ ఖుషీ. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం పేదలకు లబ్ధి చేకూరుస్తోంది. ఇక పెన్షన్ల గురించయితే చెప్పుకోవాల్సిన పనే లేదు. జగన్ లాగా విడతకు 250 రూపాయలు కాకుండా ఒకేసారి రూ.4వేలకు పెన్షన్లు పెంచి ఇస్తున్నారు. ఈ విషయంలో జగన్ ఎన్ని విమర్శలు చేసినా జనం నమ్మేలా లేరు. ఇలాంటి సందర్భంలో జగన్ ఏం చేయాలి? ప్రభుత్వాన్ని టార్గెట్ చేయాలంటే ఎలాంటి వ్యూహం అమలు చేయాలి? ప్రస్తుతానికి వెయిట్ చేయక తప్పదని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. సమయం తమది కానప్పుడు అదునుకోసం వేచి చూసి, కూటమి ఏదైనా పెద్ద తప్పు చేసే అప్పుడు రంగంలోకి దిగాలని చెబుతున్నారు.

ఏం చేస్తున్నారు..?

కానీ జగన్ కి అంత ఓపిక లేదని అర్థమవుతోంది, వైసీపీ నేతలు చేజారకుండా ఉండాలంటే హడావిడి చేయాల్సిందేనని ఫిక్స్ అయ్యారాయన. అందుకే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే రెడ్ బుక్ పేరుతో ఢిల్లీలో ధర్నా చేపట్టారు. అది అట్టర్ ఫ్లాప్ అయింది, అది మొదలు ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా ఫలితం లేకుండా పోతోంది. దీనికి తాజా నిదర్శనం రీకాలింగ్ చంద్రబాబుస్ మేనిఫెస్టో. అసలు మేనిఫెస్టో గురించి మాట్లాడుకోవాలంటే రీకాలింగ్ జగన్స్ నవరత్నాలు అంటూ మొదలు పెట్టుకోవాలి. అందులో సంపూర్ణ మద్యపాన నిషేధం అనేది అస్సలు అమలు కాలేదు. ఇక ఎన్నికల టైమ్ లో ఇచ్చిన సీపీఎస్ రద్దు వంటి హామీలకు దిక్కే లేదు. మరి ఏదైనా సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేయాలంటూ జగన్ డిమాండ్ చేస్తే జనం ఎలా రిసీవ్ చేసుకుంటారు. నిన్నటి వరకు తల్లికి వందనం ఏది అని ప్రశ్నించారు, అది ఇవ్వగానే ఇప్పుడు వంకలు వెదకడం మొదలు పెట్టారు. కానీ జగన్ పిలుపునిచ్చిన రీకాలింగ్ కార్యక్రమం సక్సెస్ కాలేకపోయింది. కీలక నేతలెవరూ రోడ్డెక్కి రావడం లేదు, కార్యకర్తలు సోషల్ మీడియాలో చేస్తున్న హడావిడి అంతంతమాత్రమే. ఇంకా చెప్పాలంటే అసలు జగనే ఈ కార్యక్రమంలో పాల్గొనలేదు. మరి దీనికి జనం నుంచి స్పందన వస్తుందని అనుకోవడం అత్యాశే అవుతుంది.

తేడా ఏంటి..?


వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ వెంటనే రోడ్డెక్కి నిరసనలకు పిలుపునివ్వలేదు. ప్రజా వేదిక కూల్చివేతతో మొదలు పెడితే జగన్ తప్పుమీద తప్పు చేస్తున్నప్పుడు అవకాశం కోసం ఎదురు చూసింది టీడీపీ. చంద్రబాబు అరెస్ట్ తో ఆ తప్పులు పీక్ స్టేజ్ కి చేరాయి. అక్కడ్నుంచి వ్యవహారం కీలక మలుపు తిరిగింది. చివరకు ఎన్నికల్లో కూటమి విజయకేతనం ఎగురవేసింది. కానీ ఇప్పుడు అలాంటి సన్నివేశాలు కనపడ్డంలేదు. జగన్ ఉనికికోసం పడుతున్న పాట్లు విజయవంతం కావడం లేదని అంటున్నారు నెటిజన్లు.

## ఏసీబీ వలలో పంచాయతీరాజ్ ఛీఫ్ ఇంజినీర్

హైదరాబాద్,తెలంగాణ పంచాయితీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ కనకరత్నం ఏసీబీ వలలో చిక్కారు. డీఈ బదిలీ విషయంలో ఆయన రూ. 50వేలు డిమాండ్ చేశారు. లంచం డబ్బు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ ఏడాది మార్చి 31న కనకరత్నం పదవీవిరమణ పొందారు. అయితే, ప్రభుత్వం ఆయన పదవీకాలాన్ని మరో ఏడాదిపాటు– పొడిగించింది. కాగా సొంత శాఖలోని డీఈ తాండూరు నుంచి వికారాబాద్‌కు బదిలీ చేయాలని కోరగా.. కనకరత్నం రూ.50వేలు లంచం అడిగారు. దీంతో డీఈ ఏసీబీని ఆశ్రయించారు. దీంతో కనకరత్నం లంచం తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పంచాయతీ రాజ్ కార్యాలయంలోనే పట్టుకున్నారు– కేపీహెచ్‌బీ కాలనీలోని ఆయన నివాసంలోనూ సోదాలు నిర్వహించారు.

# ఇకనైనా చైనా మారేనా?

చైనా,గల్వాన్ లోయలో భారత, చైనాల మధ్య ఘర్షణలు జరిగిన అయిదేళ్లకు మన విదేశాంగ మంత్రి జైశంకర్ చైనాలో అడుగుపెట్టారు. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) విదేశాంగ మంత్రుల సదస్సుకు హాజరైన సందర్భంగా ఆయన మంగళవారం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ను ఇతర దేశాల విదేశాంగమంత్రులతోపాటు కలవటమేకాక, చైనా ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్‌తో ముందు రోజు భేటీ అయ్యారు. చైనా విదేశాంగమంత్రి వాంగ్ యీతో కూడా విడిగా భేటీ అయ్యారు. ఇరుగుపొరుగన్నాక సమస్యలు రావటం సహజం. అందునా చైనా వంటి దేశం పొరుగున వుంటే ఇవి మరింత క్లిష్టం కావటం, అవి ఘర్షణలుగా రూపాంతరం చెందటంలో ఆశ్చర్యం లేదు. సరిహద్దుల్లో ఎవరి భూభాగం ఎంతవరకూ వుందన్న అంశంలో మాత్రమే కాదు... పాకిస్తాన్‌తో మనకు సమస్య తలెత్తినప్పుడల్లా ఆ దేశాన్ని నెత్తిన పెట్టుకోవటం చైనాకు అలవాటైంది.ఉగ్రవాద దాడులకు కారణమైన సంస్థల్ని, ఉగ్రవాదుల్ని నిషేధ జాబితాలో చేర్చాలని భద్రతా మండలిలో కోరినప్పుడల్లా చైనా మోకాలడ్డుతోంది. ఇలాంటి సమస్యలెన్ని వున్నా సామర స్య వాతావరణంలో చర్చించుకుని పరిష్కరించుకోవటమే విజ్ఞత. అందుకే అయిదేళ్ల జాప్యం తర్వాతైనా ఈ పరిణామం చోటుచేసుకోవటం హర్షించదగ్గది. నిరుడు అక్టోబర్‌లో రష్యాలో జరిగిన బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కలుసుకున్నారు. ఉభయ దేశాల సంబంధాలనూ మళ్లీ పూర్వ స్థితికి తీసుకెళ్లాలని ఆ సమావేశంలో నిర్ణయించు కున్నారు. అటు తర్వాత మధ్య మధ్యలో చైనా వ్యవహార శైలివల్ల ఇబ్బందులేర్పడినా ఇరు దేశాల మధ్య సంబంధాలూ ఎంతో కొంత మెరుగయ్యాయని చెప్పాలి. సరిహద్దుల్లోని డెమ్‌చోక్,డెస్పాంగ్ ప్రాంతాల్లో సైన్యాలను వెనక్కి పిలవాలని ఇరు దేశాలూ నిరుడు అక్టోబర్‌లో నిర్ణయించ టంతో పరిస్థితుల్లో గణనీయంగా మార్పు వచ్చింది. కానీ మొన్న ఏప్రిల్‌లో హఠాత్తుగా విద్యుత్ వాహనాల తయారీలో, ఏఐ సహా అధునాతన సాంకేతికతల్లో తోడ్పడే అత్యంత కీలక ఖనిజాల ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించింది. అంతర్జాతీయ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) ఒడంబడిక ప్రకారం ఇది సరైంది కాదని మన దేశం చెబుతూ వచ్చింది. ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడటానికి కూడా ఇలాంటి ఆంక్షలు ప్రతిబంధ కమవుతాయి. ఈ సంబంధాలు మెరుగుపడటం, అభివృద్ధి చెందటం అంత సులభంగా సాధ్య పడలేదని, జాగ్రత్తగా వ్యవహరించి దీన్ని సుస్థిరపరుచుకోవాల్సిన అవసరం వున్నదని చైనా ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్ అన్నట్టు అక్కడి మీడియా తెలిపింది. ఈ విషయంలో చైనా నిజంగా చిత్తశుద్ధి ప్రదర్శిస్తే, కీలక ఖనిజాల ఎగుమతులపై వున్న నిషేధాన్ని తొలగిస్తే ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడతాయి. ప్రపంచంలో రెండూ అతి పెద్ద మార్కెట్లు. కానీ వృథా వివాదాల కారణంగా వాటిని వినియోగించుకోలేని నిస్సహాయత రెండు దేశాలనూ ఆవరిస్తోంది. ఈ ఏడాది చివరిలో ఎస్‌సీఓ దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు చైనాలో జరగబోతోంది. దానికి ప్రధాని నరేంద్ర మోదీ వెళ్తున్నారు. కనుక ఈలోగా ద్వైపాక్షిక సంబంధాలను మరింత పెంచు కోవటానికి కృషి చేయాల్సి వుంది. కశ్మీర్‌లోని పెహల్గాంలో పాకిస్తాన్ నుంచి వచ్చిన ఉగ్రవాదులు



దాడిచేయటం, అనంతరం 'ఆపరేషన్ సిందూర్'తో మన దేశం గట్టిగా జవాబీయటం వంటి పరిణామాల్లో చైనా, పాకిస్తాన్ వైపే నిలబడింది. ఇక దలైలామా వారసుడి నిర్ణయం తమ అంతర్గత వ్యవహారమంటూ చైనా వాదిస్తోంది. గత నెలలో బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లతో కలిసి చైనా త్రైపాక్షిక సమావేశం నిర్వహించటాన్ని కూడా సాధారణ విషయంగా పరిగణించటానికి వీల్లేదు. ఈ సమావేశానికి ప్రత్యేక ప్రాధాన్యతేమీ లేదని బంగ్లాదేశ్ చెప్పినా, పాకిస్తాన్ మాత్రం భవిష్యత్తు త్రైపాక్షిక సమావేశాలకు ఇది ఆరంభమని ప్రకటించింది. ఇదిగాక అమెరికాలో ట్రంప్ ఆగమనం తర్వాత ఆ దేశం బంగ్లాదేశ్ వ్యవహారాల్లో ఏ పాత్ర పోషిస్తుందనేది ఇంకా అస్పష్టంగా వుంది. చైనాకు వ్యతిరేకంగా ఇండోపసిఫిక్ ప్రాంతంలో మనతో కలిసి కూటమి కట్టిన అమెరికా, దానిపై కూడా తన వైఖరేమిటని చెప్పటం లేదు. తన మనసులోని మాట చెప్పకుండా ఈ మధ్య జపాన్, ఆస్ట్రేలియాలతో జరిపిన సమావేశంలో తైవాన్ విషయంలో చైనా దూకుడు నిర్ణయం తీసుకుంటే మీ చర్యలెలావుంటాయంటూ ట్రంప్ ఆరా తీశారు. అమెరికా ఏం చేస్తుందో, ఏ విషయంలో ఎలా వ్యవహరిస్తుందో తెలియకుండా హామీ ఇవ్వటానికి రెండు దేశాలూ నిరాకరించాయి. ఆస్ట్రేలియా అయితే నేరుగానే అది తన సమస్య కాదన్నట్టు మాట్లాడింది. కనుక స్వీయ ప్రయోజనాల రీత్యా చైనా విషయంలో మనం కూడా ఆచితూచి అడుగేయక తప్పదు.అయితే మన భద్రత విషయంలో రాజీ పడాల్సిన పనిలేదు. ఎస్‌సీఓలో మంగళవారం మాట్లాడిన జైశంకర్ నిర్మొహమాటంగానే మన వైఖరేమిటో చెప్పారు. ఉగ్రవాదం, వేర్పాటు వాదం, తీవ్రవాదం అనే మూడు దుష్టశక్తులతో పోరాడాల్సి వుంటుందని ఆయన ప్రకటించారు. పెహల్గాం దాడి జమ్మూ కశ్మీర్ పర్యాటకాన్ని దెబ్బతీసేందుకు జరిగిన కుట్రని చెప్పటంతోపాటు ఎస్‌సీఓ తన ప్రకటిత లక్ష్యాలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. ఎస్‌సీఓకు నేతృత్వం వహిస్తూ దాని లక్ష్యాలకు భిన్నంగా పాకిస్తాన్‌కు మద్దతీయటం సరికాదని చైనా గుర్తించక తప్పదు. స్నేహ సంబంధాలుంటే వాటిని పెంపొందించుకోవటానికి ఇతరేతర మార్గాలున్నాయి. అంతేతప్ప పాక్ తప్పులన్నిటినీ భుజాన మోసుకెళ్లటం తన ఎదుగుదలకు కూడా చేటు తెస్తుందని చైనా గుర్తించాలి.

# నరేంద్రుడి వారసుడు ఎవరు?



న్యూఢిల్లీ,భారతీయ జనతా పార్టీ సిద్ధాంత మాతృక సంస్థ అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆలోచ నాధార బిజెపి రాజకీయ అద్దంలో ప్రతిబింబిస్తుంది. సంఘ్ సర్వసత్తాక శక్తివంతుడైన సర్‌సంఘ్ చాలక్ మోహన్ మధుకర్‌రావ్ భాగవత్ మాటలంటే మామూలు విషయం కాదు. వాటిని తేలికగా తీసుకోవడానికి లేదు. సందర్భంతో నిమిత్తం లేకుండా ఎవరైనా 75 ఏళ్లకు రాజకీయ పదవుల్లోంచి, హోదాల్లోంచి వైదొలగాలనే మాట ఆయన పదేపదే చెబుతున్నారు. ఎన్నికల సమయంలో చెప్పడం కంటే, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 ఏళ్ల వయసు సమీపిస్తున్నప్పుడు చెప్పడంతో ఆ మాటలు మరింత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.మూడు పర్యాయాలు వరుసగా గెలిచి కేంద్రంలో పాలన సాగిస్తున్న బిజెపి ప్రధానమంత్రి మోడీ వారసుడెవరు? అన్న చర్చ ఒకటైతే, అది ఎప్పుడు? అన్న ఉపచర్చ మరొకటి. 2029 ఎన్నికల ముందు వస్తారా? మోడీ 75 నిండటంతోనే వస్తారా? అన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్న అంశం! ఈ చర్చ ఎక్కడిదాకా వెళ్లిందంటే .. వచ్చే సెప్టెంబరు నాటికి 75 నిండటంతో మోడీ స్వచ్ఛందగానే తప్పుకోవాలనే ఒక స్వరం పార్టీలోనే పెరిగేంత! ఒక పుస్తకావిష్కరణ సభలో భాగవత్ మాట్లాడుతూ, మోరోపంత్ పింగ్లే ఏమన్నారంటే, "నువ్ 75కు వచ్చావం టే దానర్థం నువ్ దిగిపోయి ఇతరులకు అవకాశం ఇవ్వాల్సిందే" అన్నట్లు చెప్పారు. ఎవరికి దారివ్వాలి? ఆ వచ్చే దెవరు? ఎప్పుడు 'వెంటనేనా? 2029 ఎన్నికల ముందా?' ఇవన్నీ సమాధానం రావాల్సిన ప్రశ్నలే!పార్లమెంట్ ఎన్నికలు 2029లో జరగనున్నా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిలో ఇప్పటి నుండే వ్యూహ ప్రతివ్యూహాలు ప్రారంభమయ్యాయి. ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలనే అంశం కంటే ఎవరిని ప్రధాన మంత్రి అభ్యర్థిగా ప్రకటించి ముందు కెళ్లాలనే చర్చోపచర్చలు పార్టీలో కంటే ఎక్కువగా ఆర్‌ఎస్‌ఎస్‌లో మొదలయ్యాయి. ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం లో కీలకమైన హోం మంత్రి అమిత్ షా 'రాజకీయాల నుంచి ఇక రిటైర్ అవుతాను' అంటూ చేసిన ప్రకటన ఒక విషయాన్ని స్పష్టం చేయడంతోపాటు పార్టీలో ఆసక్తిని రేకెత్తించింది. ఈ ప్రకటనతో బిజెపిలో రెండో తరం రాజకీయ నేతలు వైదొలగడానికి సిద్ధపడుతున్నట్లున్నారు. బిజెపి మొదటి తరం అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కె అద్వానీ, మురళీ మనోహర్ జోషి తదితరుల తరం ఇప్పటికే రాజకీయాల నుంచి నిష్క్రమించింది. బిజెపిలో రెండో తరానికి చెందిన నరేంద్ర మోడీ, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, శివరాజ్ సింగ్ చౌహాన్ తదితరులు ఇప్పటికే 70 ఏళ్ళ వయసు పైబడ్డారు.ఆర్‌ఎస్‌ఎస్ విధాన నిర్ణయం ప్రకారం 70 ఏళ్ళు దాటిన వారు వానప్రస్థం స్వీకరించాలి. 2001లో గుజరాత్ ముఖ్యమంత్రి అయిన నరేంద్ర మోడీ 2014 వరకూ ఓటమి ఎరుగని సిఎంగా కొనసాగిన అనంతరం జాతీయ రాజకీయాల్లోకి వచ్చిన ఆయన అప్రతిహతంగా ప్రధాన మంత్రిగా కొనసాగుతున్నారు. మోడీ ప్రస్తుత వయసు 74 ఏళ్లు. 2029 నాటికి 78 ఏళ్ళు అవుతాయి. అంటే 2029 ఎన్నికల్లో ఆయన బిజెపి ప్రధాన మంత్రి అభ్యర్థిగా ఉండే అవకాశాలు ఉండకపోవచ్చు. మోడీ కూడా ఓటమి ఎరుగని పాలకుడిగానే తన రాజకీయ ప్రస్థానాన్ని ముగించాలని భావిస్తారు. దీర్ఘకాలికంగా ప్రధానిగా ఉన్న ఆయన పై సహజంగానే వ్యతిరేకత కూడా పెరుగుతుందనే విషయం ఆర్‌ఎస్‌ఎస్‌కు తెలియంది కాదు. 2024 ఎన్నికల్లోనే కొంత వ్యతిరేకత బయటపడింది. ఈ నేపథ్యంలో మోడీని 2029 ఎన్నికల్లో ప్రధాన మంత్రి అభ్యర్థిగా కొనసాగించడం రాజకీయ కోణంలో సరైన నిర్ణయం అవ్వదు. అటు మోడీ గౌరవంగా ఇటు బిజెపి రాజకీయ ప్రయోజనాల దృష్ట్యా ఉభయ తారకంగా కొత్త నేతను ప్రధాన మంత్రి అభర్థిగా ప్రకటించడం తెలివైన వ్యూహం అవుతుంది. 1996 నుంచీ బిజెపి ఈ వ్యూహంతో పలుమార్లు సఫలమైంది. 2014 నుండి ఈ వ్యూహం విజయవంతగా సాగుతుండడంతో 2029లో కూడా బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ సూచనలతో ఇదే పంథాను అనుసరించవచ్చు.వయోభారం కారణంగానే మోడీ తప్పుకుంటే బిజెపి రెండో తరం నేతలందరికీ అదే సూత్రం వర్తిస్తుంది. అందుకే అమిత్ షా ముందుగానే తన రాజకీయ రిటైర్మెంట్ ప్రకటించారు. ఆయనకు ప్రస్తుతం 60 ఏళ్లు. 2029 నాటికి 64 ఏళ్లకు చేరుకుంటారు. మోడీ ఉంటేనే అమిత్ షా బలం. మోడీ లేకుండా ఆయన బలవంతుడు కాదు. అంతేకాక, వరుసగా గుజరాత్ రాష్ట్రానికి చెందిన మరో నేతను ప్రధాన మంత్రి అభ్యర్థిగా ప్రకటించడానికి ఆర్‌ఎస్‌ఎస్ సమ్మతించదు. మరో సీనియర్ నేత కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ కూడా 70 ఏళ్ల కేటగిరిలోకే వస్తారు. 2029లో ప్రధాన మంత్రి పదవి ఎలానూ దక్కదు కాబట్టి అంతకు ముందుగానే 2027లో రాష్ట్రపతి పదవిని ఆయన ఆశించవచ్చు.మరో సీనియర్ నేత, ఆర్‌ఎస్‌ఎస్‌కు అత్యంత సన్నిహితుడు, పరిపాలనా దక్షుడు నితిన్ గడ్కరీకి వయోభారంతోపాటు ఆరోగ్య సమస్యలున్నాయి. మోడీ సమకాలికుడు, మూడుసార్లు మధ్యప్రదేశ్ సిఎంగా చేసి ప్రస్తుతం కేంద్ర మంత్రిగా ఉన్న శివరాజ్ సింగ్ చౌహాన్ వయసు కూడా పైబడింది. కాబట్టి బిజెపి రెండో తరం నేతలెవరికీ 2029 ఎన్నికల్లో ప్రధానమంత్రి అభ్యర్థి అవకాశాలు మృగ్యమే. రాబోయే 20 ఏళ్లపాటు బిజెపికి బలమైన నాయకత్వం ఉండాలన్నది ఆర్‌ఎస్‌ఎస్ వ్యూహం. ఇదే ఆలోచనతో ఎల్‌కె అద్వానీని పక్కనపెట్టి 2014లో మోడీని ప్రధాని అభ్యర్థిగా తీసుకొచ్చిన ఎత్తుగడ ఫలించింది. విజయవంతమైన అదే వ్యూహాన్ని 2029 ఎన్నికల్లో కూడా అనుసరించే అవకాశాలున్నాయి. అంటే 50 ఏళ్ల వయసు కేటగిరిలో ఉన్న నేతకే ఆర్‌ఎస్‌ఎస్ ప్రాధాన్యతిస్తుందనేది సుస్పష్టం. ఈ నేపథ్యంలో ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి ముందు ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్య నాథ్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రధాన రేసులో ఉంటారు. హిందుత్వ కోణమే ప్రధాన కొలబద్ద అయితే యోగి ఆదిత్య నాథ్‌కు ఎక్కువ మార్కులు పడతాయి. కానీ పరిపాలనా దక్షత కోణంలో దేశవ్యాప్తంగా ఆయనకు ఆమోదనీయత తక్కువే. బిజెపి ప్రధాన ఓటుబ్యాంకు అయిన మధ్య తరగతి వర్గాలు, ఆధునిక భావాలున్న యువతరం యోగి అంత సానుకూలత చూపదు.కార్పొరేట్, పారిశ్రామిక, వాణిజ్య వర్గాలు కూడా అంత సుముఖంగా ఉండవు. సన్యాసం స్వీకరించిన రాజకీయ నేత ఓ రాష్ట్ర ముఖ్యమంత్రి వరకూ నెగ్గుకు రావచ్చు గానీ దేశ ప్రధాన మంత్రి పదవికి ఎంపిక చేయాలి అంటే ఇమేజ్ పరంగా ప్రతికూలమే. సంకీర్ణ ప్రభుత్వం అనివార్యత ఏర్పడితే యోగి అభ్యర్థిత్వానికి మిత్రపక్షాల మద్దతు అంత తేలిక కాదు. మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ కూడా ఆర్‌ఎస్‌ఎస్‌కు అత్యంత ఆప్తులే. ఆర్‌ఎస్‌ఎస్ హెడ్‌క్వార్టర్స్ అయిన నాగపూర్‌కు చెందిన ఫడ్నవీస్ ఆధునిక హిందుత్వవాది. ఒకప్పటి ప్రమోద్ మహాజన్, ప్రస్తుత మోడీ తరహాలో కార్పొరేట్ శైలి హిందుత్వానికి ఆయన ప్రతీక. దేశంలో మధ్య తరగతి వర్గాలను, ఆధునిక యువతరాన్ని ఆకట్టుకునే శైలి ఆయనది. రాజకీయ ఎత్తులు పైఎత్తుల్లో ఫడ్నవీస్ దిట్ట. మరోవైపు ఆయన పరిపాలనా దక్షుడుగా కూడా గుర్తింపు పొందారు. 2014లో మోడీకి సానుకూలంగా ఉన్న అంశాలన్నీ ప్రస్తుతం ఫడ్నవీస్‌కూ ఉన్నాయి. బిజెపి అంటే గిట్టని వర్గాల్లో నరేంద్ర మోడీ పట్ల ఉన్నంత తీవ్ర వ్యతిరేకత

# నైరుతి కానరాక రైతుల్లో ఆందోళన

వరంగల్,అనేక జిల్లాల్లో వర్షాలు రైతులను ఊరించి ఉసూరుమనిపించాయి. వానాకాలం సీజన్ ప్రారంభమై 45 రోజులు దాటుతున్నా, సరైన వానలు కురవకపోవడంతో వేసిన విత్తనాలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. మే నెల రెండో వారంలో కురిసిన వర్షాలతో అన్నదాతలు సంతోషపడ్డారు. కొందరు పత్తి విత్తనాలు నాటుకోగా, మరికొందరు వరి నారుమడులు దున్నుకున్నారు. ఇంకొందరు నేరుగా వడ్లు చల్లుకున్నారు. ఆ తర్వాత అడపాదడపా వర్షాలు తప్ప వానలు జోరందుకోవడం లేదు. దీంతో ఈ సీజన్‌లో ఇప్పటి వరకు లోటు– వర్షపాతమే నమోదైంది. వెదజల్లుడు పద్ధతిలో వేసిన వరి పొలాలతో పాటు, నారుమడులు, పత్తి మొక్కలు ఎండే పరిస్థితి వచ్చింది. వాటిని కాపాడుకునేందుకు అన్నదాతలు కష్టాలు పడుతున్నారు. బావి, బోర్లున్న రైతులు నీటి తడులు కట్టుకుంటుండగా, పూర్తిగా వర్షాధారంపైనే పంటలు వేసిన రైతులు మాత్రం చినుకు పడకపోతుందా అని ఆశగా ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. అనేక మండలాల్లో లోటు వర్షపాతం నమోదైంది. సాధారణం కంటే తక్కువగా వర్షాలుపడ్డాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొంత భిన్నమైన పరిస్థితి ఉంది. 23 మండలాలకు గాను 11 మండలాల్లో లోటు– వర్షపాతం నమోదైంది. నాలుగు మండలాల్లో సాధారణం కంటే ఎక్కువగా వర్షాలు పడగా, మిగిలిన 8 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. పినపాకలో 46.8 శాతం, కరకగూడెంలో 46.5 శాతం, దుమ్ముగూడెంలో 42.7, మణుగూరులో 34.7 శాతం లోటు– వర్షపాతం నమోదైంది. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల కారణంగా నారుమడులు ఎండిపోతున్న విషయాన్ని బాధిత రైతులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో నాలుగు రోజుల కింద సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని విడుదల చేశారు. రెండ్రోజుల కింద పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని విడుదల చేశారు. నాలుగైదు రోజుల్లో ఆయకట్టు– మండలాల పరిధిలో ఈ ప్రాజెక్టుల ద్వారా విడుదల చేసిన నీరు పంటలకు ఉపయోగపడే అవకాశం ఉంది. ఆయకట్టు– లేని మండలాల్లో మాత్రం పూర్తిగా వర్షాలపైనే ఆధారపడి ఉండడంతో వానలు ముమ్మరంగా కురిస్తే తప్ప పంటలను దక్కించుకునే పరిస్థితి లేదు. సరైన వర్షాలు లేక మొలిచిన పత్తి మొక్కలు వాడిపోతున్నాయి.. మొదట వేసిన విత్తనాలు మొలవకపోవడంతో రెండోసారి వేయాల్సి వచ్చింది. వాన వస్తేనే పెట్టిన పెట్టుబడులైనా వస్తాయని ఆశ పడుతున్నారు. జులై నెల సగం గడిచినా ఆశించిన మేర వర్షాలు పడకపోవడంతో నారు ముదిరిపోతోంది. మరో వారం రోజుల్లో వర్షాలు పడకపోతే నారు పనికి రాకుండా పోతుంది. లక్షలాది మంది రైతుల పరిస్థితి ఇదే విధంగా ఉంది. వానాకాలం ప్రారంభమై నెలన్నర గడిచినా కనీస వర్షపాతం నమోదు కాకపోవడంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. లోటు వర్షపాతం నమోదు కావడం కలవరపెడుతోంది. ప్రస్తుత సీజన్‌లో లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తారని వ్యవసాయ అధికారులు అంచనా వేయగా జులై రెండో వారం గడిచినా 20 శాతం పంటలు కూడా సాగులోకి రాలేదు. ఉమ్మడి మెదక్ జిల్లాలో వరి 3.6 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతుందని అంచనా వేస్తే ప్రస్తుతం 30 వేల ఎకరాలలోపే సాగవుతుంది. 1.20 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని అంచనా వేయగా 60 వేల ఎకరాల్లో మాత్రమే గింజలు విత్తారు. మొక్కజొన్న 30 వేల ఎకరాల్లో అంచనా వేయగా 15 వేలు, కందులు 10 వేల ఎకరాల అంచనాల్లో 3 వేల ఎకరాల్లో మాత్రమే సాగు చేస్తున్నారు. జిల్లాలో జులై రెండో వారం నాటికి 183.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు 155.9 మిల్లీ మీటర్ల వర్షం మాత్రమే కురిసింది. సాధారణ వర్షపాతంలో 27.3 లోటు– వర్షపాతం నమోదైంది.

# కడుపులో కత్తులు..

హైదరాబాద్,కడుపుల్లో కత్తులు దాచుకొని పైకి మాత్రం కౌగిలింతలు చేసుకున్నంత మాత్రాన అన్నీ మరిచిపోయి ఒక్క సమావేశంతో కలిసిసాగుతారా? అనే చర్చ సాగుతోంది వరంగల్ ఉమ్మడి జిల్లాలో. కాంగ్రెస్ పార్టీ అంటేనే ఇలా ఉంటుందని బహిరంగంగా విమర్శలు చేసుకుంటూ రహస్యంగా సమావేశమవుతుంటారని కొందరు సెటైర్లు వేస్తున్నారు. తమ్ముడు.. తమ్ముడే.. పేకాట.. పేకాటే.. అన్న మాటను గుర్తు చేస్తూ.. 'విభేదాలు.. విభేదాలే. గ్రూపులు.. గ్రూపులే' అని మరికొందరు అంటున్నారు. నూతనంగా కాంగ్రెస్ పార్టీకి సంస్థాగతంగా పీసీసీ నుంచి ఇన్‌చార్జ్‌లను నియమించిన తర్వాత తొలిసారి గాంధీభవన్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం జరిగిన నేపథ్యంలో సొంత కాంగ్రెస్ పార్టీతో పాటు, రాజకీయ పరిశీలకుల్లో సైతం ఈ అంశం ఆసక్తికరమైన చర్చకు దారితీసింది. కొద్ది రోజుల క్రితమే ఉమ్మడి వరంగల్ జిల్లాకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను ఇన్‌చార్జ్ మంత్రిగా నియమించిన విషయం తెలిసిందే. అడ్లూరి బాధ్యతలు తీసుకున్న తర్వాత తొలిసారి సమావేశాన్ని గాంధీభవన్ లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, సంస్థాగత నిర్మాణం, పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతంతో పాటు నామినేటెడ్ పదవుల పంపిణీ, పార్టీ నిర్మాణంలో భాగస్వామ్యం తదితర అంశాలపై చర్చించారు. పీసీసీ, నామినేటెడ్ పదవుల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కొన్ని నియోజకవర్గాలకు అన్యాయం జరిగిందని, తగిన ప్రాతినిధ్యం కల్పించలేదనే అభిప్రాయాన్ని స్థానిక ఎమ్మెల్యేలు ఈ సందర్భంగా తమ ఆవేదనను వ్యక్తం చేసినట్లు సమాచారం.

సమస్య క్రమశిక్షణే!

ఇంత వరకు బాగానే ఉన్నప్పటికీ నిన్నమొన్నటి వరకు కత్తులు దూసుకున్న కాంగ్రెస్ ముఖ్య నాయకులు అన్నీ మరిచిపోయి కలిసి సాగుతారా? ఐక్యత లేకుండా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయగలుగుతారా? అనే అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ మొత్తం వ్యవహారాల్లో కీలక భూమిక నిర్వహించే ఎమ్మెల్యేలకే సమస్యలున్నాయని చెబుతున్నప్పుడు వీరిని సమన్వయం చేసేదెవరంటున్నారు. తమ పరువు, ప్రతిష్ఠను కాపాడుకుంటూ, తమ కేడర్, ద్వితీయ శ్రేణి నాయకులను రక్షించుకునేందుకు తమ తమ నియోజకవర్గాల్లో గట్టిపట్టుదలతో పనిచేస్తారేమోగానీ, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సమన్వయం చేసేవారెవరనే వాదన వినిపిస్తున్నది. ఎమ్మెల్యేలనూ, ఎంపీలను, ముఖ్యనాయకులను సమన్వయం చేయాల్సిన మంత్రితోనే సమస్య ఉత్పన్నమైనపుడు ఎవరు కో ఆర్డినేట్ చేస్తారంటున్నారు. గత కొంత కాలంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రజాప్రతినిధులు, పార్టీ మధ్య సమన్వయంలేదనేది బహిరంగ విషయం. కలిసి నడువడం కాదుకదా? కత్తులు దూసుకునే పరిస్థితికి చేరింది. మంత్రి కొండా సురేఖ, మురళి దంపతులకు ఒక వైపు మిగిలిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఒక వైపుగా సాగుతున్నారు. మరో మంత్రి సీతక్క, కొందరు ఎమ్మెల్యేలు ఈ విభేదాల పైన అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. తాము జోక్యం చేసుకుంటే తమకెక్కడ చుట్టుకుంటుందోననే ఒకింత భయం వారిలో ఉందంటున్నారు. ఈ స్థితిలో జిల్లాలో సమన్వయం లేకుండా ఎప్పటికప్పుడు ఏర్పడే సమస్యలను ఎలా పరిష్కరించుకుంటారనే చర్చ సాగుతోంది. అందుకే ముందు క్రమశిక్షణ కమిటీ ముందున్న పంచాయతీని పరిష్కరించి, నేతల మధ్య సమన్వయం సాధించాలని కోరుతున్నారు. లేకుంటే ఇలాంటి పరిస్థితిలో నిర్వహించే సమావేశాల వల్ల ఒనగూరే ప్రయోజనమేమీ లేదంటున్నారు.

# తెలంగాణ రాజకీయాలు.. హెల్దీ రాజకీయాలు!



హైదరాబాద్,నేటి రాజకీయ సంస్కృతి రోజురోజుకూ దిగజారిపోతోందని, వ్యక్తిగత దూషణలు, ఘాటైన వ్యాఖ్యలు సర్వసాధారణమైపోయాయని మనం నిత్యం చూస్తున్నాం. రాజకీయం అంటే ప్రజల కోసం, ప్రజాసేవ కోసమన్న భావన క్రమంగా కనుమరుగవుతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో కనిపించిన అరుదైన దృశ్యం ఆశాజనకంగా, మార్పుకు నాంది పలికేలా ఉంది.

–అసెంబ్లీలో అరుదైన దృశ్యం

తెలంగాణ బడ్జెట్ సమావేశాల సందర్భంగా అప్పట్లో అసెంబ్లీలో ఒక విశేషమైన సంఘటన చోటుచేసుకుంది. అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు, ప్రతిపక్ష నాయకులు, మాజీ మంత్రులు కలిసి ప్రజా సమస్యలపై చర్చించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. సభ ప్రారంభానికి ముందు వీరంతా పక్కపక్కనే కూర్చుని, వ్యక్తిగత విమర్శలను పక్కనపెట్టి అభివృద్ధి పనులు, పథకాల అమలు, ప్రజలకు నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలపై సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఈ చర్చల్లో మాజీ మంత్రులు హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి వంటి ప్రతిపక్ష నేతలతో పాటు, మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ పరిణామం సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. వీటిని చూసిన ప్రజలు, నెటిజన్లు తీవ్ర సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

–నెటిజన్ల స్పందన

"ఇదే కదా అసలైన ప్రజాస్వామ్యం.. ఇటువంటి స్నేహపూర్వక వాతావరణమే తెలంగాణ సమాజం కోరుకునేది" అని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. "విమర్శలు అవసరమే.. కానీ అవి నిర్మాణాత్మకంగా ఉండాలి. వ్యక్తిగత విమర్శలు కాకుండా, ప్రజా సమస్యలపై పోటీపడే వాతావరణం రాజకీయాల్లో ఉండాలి" అని వారు సూచిస్తున్నారు. అలాగే "తెలంగాణ ఉద్యమంతో ఏర్పడిన రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలంటే, రాజకీయ నాయకులు తమ ధోరణి మార్చుకోవాలి" అని వ్యాఖ్యానిస్తున్నారు.

–ప్రజాప్రతినిధులపై సమాజ ఆశలు

అసెంబ్లీలో కనిపించిన ఈ దృశ్యం ఒక చిన్న ఆరంభం మాత్రమే అయినా, రాజకీయాల్లో సంస్కృతి మారేందుకు ఇది ఒక గొప్ప నిదర్శనం. అధికార, ప్రతిపక్షాలు ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకొని కలిసి పనిచేయాలనే బలమైన సందేశం ఇక్కడి నుండి వెలువడుతోంది. ఇది రాజకీయాల్లో ఒక పాజిటివ్ టర్నింగ్ పాయింట్ కావాలని, ఇటువంటి భావోద్వేగాలతో కూడిన, బాధ్యతాయుతమైన వ్యవహారశైలి అన్ని స్థాయిల రాజకీయాల్లో కొనసాగాలని ప్రజలు ఆశిస్తున్నారు.తెలంగాణ అంటే ఉద్యమాల స్ఫూర్తి. ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి అంకితమైన మార్గదర్శకత్వం. ఆ రాష్ట్రం నుంచి వచ్చిన నాయకులు కూడా ఆ స్థాయిలో ప్రవర్తిస్తేనే నిజమైన ప్రజాస్వామ్యానికి ప్రాణం పోస్తుంది. వ్యక్తిగత దూషణలకు దూరంగా ఉండి, ప్రజా సమస్యల పరిష్కారంలో పోటీ పడే రాజకీయ పటిమను ప్రదర్శించాలి. ఇప్పటికైనా రాజకీయ నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రజలు కోరుకునేది మర్యాదపూర్వక రాజకీయ సంస్కృతి అని గుర్తించాలి. తెలంగాణలో ప్రారంభమైన ఈ మంచి మార్పు దేశానికి ఆదర్శంగా నిలవాలని ఆశిద్దాం.

# బాబు ప్రభుత్వం మూడేళ్ళే... వడ్డీతో సహా బాకీలు చెల్లిస్తా!



అమరావతి,ఏపీలో చంద్రబాబు నాయకత్వంలోని టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి పదమూడు నెలలు మాత్రమే అయింది. ఇంకా చేతిలో నాలుగేళ్ళ దాకా అధికారం ఉంది. అయితే వైసీపీ అధినేత జగన్ మాత్రం బాబు ప్రభుత్వం ఉండేది మూడేళ్ళు మాత్రమే అని జోస్యం చెబుతున్నారు. అంతే కాదు కచ్చితంగా వచ్చేది తమ ప్రభుత్వమే అని కూడా చెబుతున్నారు.చాలా రోజుల తరువాత మీడియా ముందుకు వచ్చిన జగన్ చంద్రబాబు మీద కూటమి సర్కార్ మీద నిప్పులే చెరిగారు. ఏపీలో పోలీసు రాజ్యం నడుస్తోందని అన్నారు చంద్రబాబు ప్రభుత్వం ఇప్పటికైనా తప్పు తెలుసుకోవాలని ఆయన కోరారు. ఆయన ప్రభుత్వం ఆలోచనా విధానం మార్చుకోవాలని కూడా జగన్ హెచ్చరించారు.లేకపోతే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాను చెప్పినా ఎవరూ వినేది ఉండదని ఆయన అనడం విశేషం. అంతే ఇంతకు ఇంత తమ వారు తప్పకుండా వడ్డీతో సహా బాకీలు చెల్లిస్తారని బాబు స్పష్టంగా చెప్పేశారు. తాము ప్రజా సమస్యల మీద ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామని జగన్ చెప్పారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు తమకు లేదా అని ఆయన నిలదీశారు.రాజకీయ పార్టీలకు ఉన్న హక్కులు బాబుకు తెలియవా అంటూ ఆయన ఇన్నాళ్ళూ రాజకీయం ఏ విధంగా చేశారని సెటైర్లు వేసారు. రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయని జగన్ అంటూ దానికి గుడివాడ సంఘటన అద్దం పడుతోందని అన్నారు. ఉమ్మడి క్రిష్ణా జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ మీద టీడీపీ సైకోలు కర్రల్తో దాడి చేశారు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇంతకీ ఆమె చేసిన తప్పేంటి అని జగన్ ప్రశ్నించారు. ఆమె మీద ఎందుకు దాడి చేశారో కూటమి నేతలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సాయంత్రం అయుదు గంటలకు ఆమె కారు దగ్గర దాడి మొదలెట్టి ఆరున్నర గంటల వరకూ అదే పనిగా చేస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారు అని జగన్ మండిపడ్డారు.ఇవన్నీ యధేచ్ఛగా చేస్తున్నారు అంటే రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ఉందనే కదా. రేపటి రోజున వైసీపీ ప్రభుత్వం వస్తే అపుడు చంద్రబాబు పరిస్థితి ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. తమ మీద ఎన్ని తప్పులు కేసులు పెట్టినా పోరాటం చేసి తీరుతామని జగన్ స్పష్టం చేశారు. ప్రజల తరఫున పోరాటం ఆపేది లేదని ఆయన అన్నారు. తప్పుడు కేసులు పెట్టి జైళ్ళలో వేస్తున్న వారి విషయంలో తాము కూడా అన్నీ చూస్తున్నామని జగన్ అన్నారు. రాష్ట్రంలో అప్పులు పెరుగుతున్నాయని ప్రజలకు భారాలు వేస్తున్నారని జగన్ అన్నారు.ఆంధ్రాలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆయన విమర్శించారు. అయినా సరే ఎవరూ ప్రశ్నించకూడదన్న తీరులో బాబు పాలన చేస్తున్నారని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో ఉన్నది ఒకే ఒక్క ప్రతిపక్షమని అది వైసీపీ అని జగన్ అన్నారు. తన నోళ్ళు మూసేసి గొంతులు నొక్కేసి ఏమి చేద్దామని అనుకుంటున్నారని ఆయన నిలదీశారు.ప్రజాస్వామ్యంలో దుష్ట సంప్రదాయనికి చంద్రబాబు శ్రీకారం చుడుతున్నారని రాజకీయ పార్టీనై కార్యకర్తలను నాయకులను నియంత్రించాలని చూస్తున్నారని తమ తప్పులు ఎవరికీ తెలియకూడదనే ఈ ప్రయత్నం అన్నారు. ఈ రోజున ప్రజలు తమ సమస్యలు వైసీపీకి చెప్పుకోవడానికి వస్తున్నారని వాటి మీద తాము తప్పకుండా పోరాటం చేసి తీరుతామని జగన్ చెప్పారు. ఈ సందర్భంగా జగన్ వచ్చేది తమ ప్రభుత్వం అంటూ గట్టిగా చెప్పడం విశేషం.ంపు మేము అధికారంలోకి వచ్చాక నేను చెప్పినా కూడా మా వాళ్లు వినరు. దెబ్బ తగిలిన వాడికి ఆ బాధ తేలుస్తుంది.చంద్రబాబు ఇప్పటికైనా మేలుకో.

# రేవంత్ రెడ్డి ప్లాన్ అదిరిందిగా..



హైదరాబాద్,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి తన రాజకీయ చాణక్యాన్ని ప్రదర్శించారు. బీసీ వర్గాలను ఆకర్షించడంలో భాగంగా ఆయన వేసిన అడుగు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన ఆయన వ్యూహం బీజేపీకి పెద్ద పరీక్షగా మారింది.

బీసీలకు 42% రిజర్వేషన్లు: రేవంత్ మాస్టర్ స్ట్రోక్!

తెలంగాణలో బీసీలకు రిజర్వేషన్లు పెంచాలన్న డిమాండ్ చాలా కాలంగా పెండింగ్‌లో ఉంది. ఈ అంశాన్ని గమనించిన రేవంత్ రెడ్డి, రిజర్వేషన్ల పెంపు అనే అడుగుతో ఒకవైపు బీసీల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు, దీనికి కేంద్రం అంగీకరించకపోతే బీజేపీపై బీసీల్లో వ్యతిరేకత పెంచేలా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు.

జయలలిత మాదిరిగా రేవంత్ ప్రయత్నం?

1993లో అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత, తమిళనాడులో రిజర్వేషన్లను 50%కి పెంచి, ఆ చట్టాన్ని కేంద్రం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని గట్టిగా ఒత్తిడి తెచ్చారు. దీంతో ఇప్పటికీ తమిళనాడులో 50 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. అదే తరహాలో రేవంత్ రెడ్డి కూడా 42% బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలనే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, ఇది కేంద్రం ఆమోదిస్తేనే సాధ్యమవుతుంది.

బీజేపీ దెబ్బ తింటుందా? లేదా రేవంత్ హీరో అవుతాడా?

ఈ వ్యూహంలో రెండు ప్రధాన పరిణామాలు ఉన్నాయి. ఒకవేళ కేంద్రం 42% బీసీ రిజర్వేషన్లకు ఆమోదమిస్తే, మొత్తం క్రెడిట్ రేవంత్ రెడ్డికే దక్కుతుంది. బీసీల ఆశాజ్యోతిగా ఆయన నిలుస్తారు. లేకపోతే, బీజేపీపై బీసీల్లో వ్యతిరేకత పెరిగే అవకాశముంది. తెలంగాణలో బీజేపీకి పుట్టగతుల లేకుండా అవుతుంది. ఎందుకంటే బీసీ ముఖ్యమంత్రి నినాదంతోనే బీజేపీ గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటికి దిగింది. ఇప్పుడు బీసీ రిజర్వేషన్లు అమలు కాకుంటే తెలంగాణలో బీజేపీ విలన్ అవుతుంది. అప్పుడు కూడా రాజకీయంగా లాభదాయకం మాత్రం రేవంత్‌కే అవుతుంది. రెండు సందర్భాల్లోనూ రేవంత్ రెడ్డికి రాజకీయంగా లబ్ధి చేకూరుతుంది.రేవంత్ రెడ్డి వేసిన ఈ చెస్ గేమ్‌లో బీజేపీ డిఫెన్స్‌లో పడిపోయింది. బీసీల మద్దతు కోరుతూ రిజర్వేషన్ల అస్త్రాన్ని వినియోగించిన ఆయన వ్యూహాత్మకంగా బీజేపీని ఇరుకున పెట్టారు. బీజేపీ దీనిపై ఎలా స్పందిస్తుంది? బీసీలతో సంబంధాన్ని బలపరుచుకుంటుందా? లేక రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నిలబడి వ్యతిరేకత చవిచూస్తుందా? ఇది ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల మీద మాత్రమే కాదు, కేంద్ర రాజకీయాల మీద కూడా ప్రభావం చూపే కీలక అంశం.రేవంత్ చెస్ గేమ్ మొదలైంది... ఇప్పుడు బీజేపీ ఈ గేమ్‌ను ఎలా ఆడుతుందో చూడాలి!

# వైసీపీ ఎంపీ భవిష్యత్తు ఏంటి!



అమరావతి,ఏపీ లిక్కర్ స్కాంలో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు నుంచి తప్పించుకునే మార్గాలపై వైసీపీ అన్వేషిస్తోంది. మద్యం స్కాంలో ఏ4 నిందితుడిగా మిథున్ రెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. తనపై నమోదైన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఆయన హైకోర్టును ఆశ్రయించగా, ఆ పిటిషన్ ను తాజాగా కోర్టు కొట్టివేసింది. దీంతో ఆయన దేశం విడిచి వెళ్లకుండా లుక్ అవుట్ నోటీసులు జారీ చేసింది. ఇక హైకోర్టు తీర్పుతో ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు ఖాయమంటూ ప్రచారం జరుగుతోంది. అయితే ముందస్తు బెయిలు కోసం ఆయన సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.లిక్కర్ స్కాంలో రూ.3,200 కోట్లు కొల్లగొట్టారని ఇందులో మాస్టర్ మైండ్ మిథున్ రెడ్డి అంటూ ప్రభుత్వం తరఫున న్యాయవాదులు వాదించారు. దీనికి ప్రాథమిక ఆధారాలు కోర్టు ముందు ఉంచడంతో ఎంపీ బెయిల్ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. వాస్తవానికి మిథున్ రెడ్డిని నిందితుడుగా గుర్తించకముందే ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తను అరెస్టు కాకుండా రక్షించాలని వేడుకున్నారు. అయితే అప్పటికి నిందితుల జాబితాలో మిథున్ రెడ్డి పేరు లేనందున అరెస్టు చేయొద్దని విచారణకు పిలవాలని సుప్రీంకోర్టు సూచించింది. ఆ తర్వాత మిథున్ రెడ్డిని నిందితుల జాబితాలో చేర్చడంతో ఆయన ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టులోనే పిటిషన్ వేశారు.అయితే ఎంపీ పిటిషనును విచారించిన సుప్రీంకోర్టు, బెయిల్ కోసం హైకోర్టుకు వెళ్లమని సూచించింది. ఇప్పుడు హైకోర్టులో నిరాశే ఎదురవడంతో ఆయన మళ్లీ సుప్రీంను ఆశ్రయించే పరిస్థితులు ఉన్నాయంటున్నారు. అయితే మిథున్ రెడ్డికి వ్యతిరేకంగా బలమైన ఆధారాలు ఉన్నందున సుప్రీం నిర్ణయం ఎలా ఉంటుందన్న టెన్షన్ వైసీపీ శ్రేణుల్లో కనిపిస్తోంది. లిక్కర్ స్కాంలో దాదాపు 40 మంది నిందితులుగా ఉండగా, కీలక నిందితులుగా అనుమానిస్తూ ప్రస్తుతానికి 11 మందిని అరెస్టు చేశారు. వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని సైతం అరెస్టు చేయాలన్న టార్గెట్ తోనే ప్రభుత్వం పావులు కదుపుతోందని ఆ పార్టీ అనుమానిస్తోంది. మాజీ సీఎం జగన్మోహనరెడ్డి అత్యంత సన్నిహితులైన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి, సీఎంవో మాజీ అధికారి, రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయరెడ్డి, మాజీ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిని అరెస్టు చేశారు.అదేవిధంగా మిథున్ రెడ్డి కూడా జగన్ కు అత్యంత సన్నిహితుడుగా చెబుతున్నారు. లిక్కర్ స్కాం మొత్తం మిథున్ రెడ్డి ద్వారానే అంతిమ లబ్ధిదారుకు చేరినందున ఈ కేసులో ఆయన పాత్ర కీలకంగా సిట్ చెబుతోంది. ఈ పరిస్థితుల్లో మిథున్ రెడ్డి అరెస్టు నుంచి తప్పించుకోవడం ఎలా అన్న అంశం ఉత్కంఠ రేపుతోంది. ఒకవేళ ఈ కేసులో మిథున్ రెడ్డి అరెస్టు అయితే ఆ ద్వారా అంతిమ లబ్ధిదారు పేరు చెప్పించాలని సిట్ భావిస్తోందని అంటున్నారు. ఇప్పటివరకు అరెస్టు అయిన నిందితులు ఎవరూ బిగ్ బాస్ పేరు చెప్పలేదని అంటున్నారు. బిగ్ బాస్ పేరుచెబితే తాము ప్రాణాలతో ఉండమని నిందితులు చెబుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో మిథున్ రెడ్డి ద్వారా బిగ్ బాస్ పేరు బయటపెట్టే పథకం సిద్ధమవుతోందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# నెక్స్ట్ పీఎం యోగీనా...అమిత్ షానా ?



న్యూఢిల్లీ,కేవలం రెండు నెలలు మాత్రమే. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వయసు 75 నిండుతాయి. సెప్టెంబర్ 17 కి ఆయన 76వ పడిలోకి ప్రవేశిస్తారు. అంటే ఇక్కడే ఇటీవలనే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వార్తలు గుర్తుకు వస్తున్నాయి. ఏడున్నర పదుల వయసు నిండిన వారు రాజకీయాలకు దూరంగా ఉండాలంటూ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలే ఇటీవల చేశారు.ఆయన జనరల్ గా చేసినట్లు అనిపిస్తున్నా మోడీ 75 ఏళ్ళకు దగ్గరగా ఉండడంతో ఆయన మీదనే పరోక్షంగా వ్యాఖ్యలు చేశారా అన్న చర్చ సాగుతోంది. అంతే కాదు ఆర్ఎస్ఎస్ అంటేనే బీజేపీకి మార్గదర్శిగా ఉంటూ వస్తోంది. కాబట్టి ఎవరో కాదు ఏ పార్టీకో అంతకంటే కాదు బీజేపీకే అది కూడా మోడీకే సలహా ఇచ్చినట్లుగా ఉందని విశ్లేషణలు అయితే మొదలయ్యాయి.సరే బీజేపీకే మోడీకే ఈ కామెంట్స్ అని అనుకున్నపుడు మోడీ నిజంగా దానిని పాటించాలని అనుకున్నప్పుడు ఆయనే తప్పుకున్నపుడు బీజేపీలో మోడీ తర్వాత ప్రధానమంత్రి ఎవరు అన్నది మరో చర్చగా ఉంది. మోడీ తరువాత ప్రధాని పదవికి పోటీ పడే వారు ఎవరెవరు అంటే చాలా పేర్లు వినిపిస్తాయి.అయితే బీజేపీది హిందూత్వ నినాదం. ఆర్ఎస్ఎస్ కూడా దానినే గట్టిగా ప్రచారం చేస్తూ ఉంటుంది. మరి ఆ వాదాన్ని ఏ రకమైన వివాదం లేకుండా జనంలోకి తీసుకుపోవడానికి ఒక పవర్ ఫుల్ ఇమేజ్ ఉన్న నాయకుడు కావాలి. ఒక వైపు నాయకుడిగా ఉంటూనే మరో వైపు బీజేపీ హిందూత్వను జనంలో పెట్టి ఆకట్టుకునే ఘన నేత ఎవరు అన్నది కూడా అంతా ఆలోచిస్తున్నారు.అలా చూస్తే కనుక ఆర్ఎస్ఎస్ మదిలో మెదిలే ఒకే ఒక్క పేరు యోగి ఆదిత్యనాథ్ అని అంటున్నారు. ఆయన 2017లో ఉత్తరప్రదేశ్ లాంటి అతి పెద్ద రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. గత ఎనిమిది ఏళ్ళుగా ఆయన సీఎంగానే ఉంటున్నారు. మరో రెండేళ్ళలో యూపీ ఎన్నికలు ఉన్నాయి. ఇక యోగీ యూపీ సీఎం అయ్యేంతవరకూ ఎవరికీ పెద్దగా తెలియదు. కానీ ఆయన సీఎం అయ్యాక తనకంటూ ఒక ఇమేజ్ ని సొంతం చేసుకున్నారు. అంతే కాదు ఆయన యూపీలో తనదైన శైలిలో పాలన చేస్తున్నారు.కరడు కట్టిన హిందూత్వకు ఆయన ప్రతిరూపంగా కనిపిస్తారు. ఆయన హయాంలోనే యూపీలో అయోధ్యలో రామమందిరం సాధ్యపడింది. యోగీ బ్రహ్మచారి. సనాతన ధర్మ నిష్ఠా గరిష్టుడు. ఏ బాదరబందీ లేనివారు. తన సొంత కుటుంబాన్నే ఆయన రాజకీయాలకు అధికారానికీ దూరం ఉంచారు. ఇలా చూస్తే కనుక యోగీకి ఎన్నో ప్లస్ పాయింట్స్ కనిపిస్తాయి.మోడీ కనుక ప్రధాని పదవి నుంచి దిగిపోతే యోగీనే తరువాత పీఈం గా చేయాలని ఆర్ఎస్ఎస్ గట్టిగా తపన పడుతోంది అని ప్రచారంలో అయితే ఉంది. అయితే మోడీ కనుక అనివార్యంగా తన పదవి నుంచి తప్పుకుంటే కనుక తన వారసుడిగా అమిత్ షా పేరునే సూచిస్తారు అని అంటున్నారు. గత పదకొండేళ్లుగా చూస్తే కనుక బీజేపీలోనూ ప్రభుత్వంలోనూ మోడీ అమిత్ షాలదే పట్టు అన్నది కూడా చెబుతారు.అంతే కాదు మోడీ కంటే కూడా సంస్థాగతంగా అమిత్ షా పట్టు సాధించి ఉన్నారని అంటారు. బీజేపీలోనూ ప్రభుత్వంలోనూ అన్ని వ్యవహారాలూ అమిత్ షాయే దగ్గరుండి చూసుకుంటారు అని కూడా చెబుతారు. ఇదంతా మోడీ తర్వాత ఆయనే అని బలమైన సంకేతాలు ఇస్తున్నాయి. మోడీ అమిత్ షా ఇద్దరూ గుజరాత్ రాష్ట్రానికి చెందిన వారు. మోడీ దిగిపోతే అదే రాష్ట్రానికి చెందిన వారికే చాన్స్ దక్కాలని కూడా ఉంటుందని అంటారు.అంతే కాదు మొరార్జీ దేశాయ్ తరువాత దాదాపు నాలుగు దశాబ్దాల తరువాత గుజరాత్ నుంచి దేశానికి ప్రధాని అయ్యే చాన్స్ వచ్చింది. మళ్ళీ ఇపుడు కాకపోతే మరెప్పుడు అన్నట్లుగా ఉంటుంది కాబట్టి అమిత్ షానే ప్రకటించవచ్చు అన్నది కూడా మరో చర్చ. ఇక ప్రధాని పీఠానికి అతి సమీపంలో అమిత్ షా ఉన్నారని కూడా ఈ సందర్భంగా చెబుతారు.ఇక చూస్తే ఆర్ఎస్ఎస్ మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ అమిత్ షా ప్రధాని కావడానికి అంగీకరించదని కూడా అంటున్నారు. బీజేపీని వ్యక్తి పూజ నుంచి తిరిగి బయటకు తెచ్చి సంస్థాగతంగా బలోపేతం చేయాలని సిద్ధాంత పునాదుల మీదనే పార్టీని పునర్ నిర్మించాలని ఆర్ఎస్ఎస్ భావిస్తోంది అని అంటున్నారు.ఈ క్రమంలోనే యోగీకే ఆర్ఎస్ఎస్ జై కొడుతుందని ఆయనకే పట్టం కట్టాలని తన డిమాండ్ గా ముందు పెడుతుందని అంటున్నారు. అంటే మోడీ దిగిపోతే కనుక ఆర్ఎస్ఎస్ బీజేపీల మధ్య ఈ విషయంలో ఒక అభిప్రాయ భేదం అయితే రావచ్చు అని అంటున్నారు. బీజేపీలో ఆర్ఎస్ఎస్ ప్రభావం ఏ మేరకు ఉంటుందో కూడా తాను కోరుకున్న వారిని ప్రధాని పీఠం మీద కూర్చోబెట్టే విషయంలో తెలుస్తుందని అంటున్నారు.

# జీవన్‌రెడ్డిని ఫాంహౌస్ నుంచి గెంటేసిన కేసీఆర్... అందుకేనా?



హైదరాబాద్,గెటవుట్ ఫ్రమ్ మై ఫామ్‌హౌస్.. నా బిడ్డ ఓటమికి కారణం నువ్వే అని మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిపై గులాబీబాస్ ఫైర్ అయ్యారన్న విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అందుకే జీవన్‌రెడ్డి ఫామ్ హౌస్ కి చాలా రోజులుగా దూరంగా ఉంటున్నారట. కవిత ఎంపీగా పోటీ చేసినప్పుడు తనకు ఎమ్మెల్యేలు సహకరించలేదని బహిరంగంగా చెప్పిన మాట ఇప్పుడు బీఆర్ఎస్‌లో చర్చనీయాంశంగా మారింది. కవితకు సన్నిహితంగా ఉంటూ, కేసీఆర్‌కి నమ్మిన బంటుగా వ్యవహరించిన జీవన్‌రెడ్డి నిజామాబాద్ జిల్లాలో కవిత ఆధిపత్యాన్ని ఒప్పుకోలేక ఆమె ఓటమికి పావులు కదపారని కవిత వర్గం భావిస్తోందంట. గులాబీ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి వీర విధేయుడు అని తనకు తాను ప్రచారం చేసుకునే నిజామాబాద్ జిల్లా ఆర్మూరు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిని కేసీఆర్ తన ఫాంహౌస్ నుంచి గెట్ అవుట్ అంటూ బయటకు గెంటేసినట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. అ మాజీ ఎమ్మెల్యే అధికార కాంగ్రెస్ పార్టీకి కోవర్టుగా మారి వెలగబెట్టిన వ్యవహారాలపై చర్చించుకుంటూ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలే కాదు కేసీఆర్ సైతం విస్తు పోయినట్టు సమాచారం. కేసీఆర్ చరిష్మా, కవిత ప్రచారాలతో వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన సదరు నేత అధికారాన్ని విచ్చలవిడిగా దుర్వినియోగం చేశారని ఇప్పటికే అన్ని వర్గాల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంటుంది. తాజాగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. జీవన్ రెడ్డి ఎంపీగా కవిత ఓటమిలో నూ కీలకపాత్ర పోషించారని ఆరోపణలు వస్తున్నాయి. తాజాగా కేసీఆర్ కన్నెర్ర చేసి ఫాంహౌస్ నుంచి బయటకు వెళ్లగొట్టిన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఎంపీ ఎన్నికల్లో కవిత ఓటమి పాలు కావడంలో కీలకపాత్ర పోషించినట్లు నాటి నుంచి చర్చ జరుగుతోంది. కవిత ఓటమి తర్వాత ఆయన తన మందిమగధులతో హైదరాబాద్, గోవా, దుబాయ్ లలో దావతులు చేసుకున్నట్లు జీవన్‌రెడ్డి అనుచరులే అంటున్నారంట. కవిత ఓటమి వెనుక జిల్లాకు చెందిన మరికొందరు మాజీ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారన్న టాక్ వినిపిస్తోంది.మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అక్రమ వ్యవహారాలు, అతడిని ఫామ్ హౌస్ నుంచి గెంటేసిన దానిపై సోషల్ మీడియాలో పెద్ద చర్చే నడుస్తోంది. అధికారంలో ఉన్న సమయంలో అడ్డూ అదుపూ లేకుండా దోచుకుని, రాజ్యాంగేతరశక్తిగా వ్యవహరిస్తూ విచ్చలవిడిగా భూదందాలు, దౌర్జన్యాలకు పాల్పడిన అతడిని నియోజకవర్గ ప్రజలు గత ఎన్నికల్లో మూడో స్థానానికి పరిమితం చేశారు. ఇప్పటికీ ఆయన నియోజకవర్గంలో తిరగలేని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. ఓటమి తర్వాత జీవన్‌రెడ్డి ఏదో చుట్టపు చూపుగా, అది కూడా ఎవరికీ తెలియకుండా అర్మూర్ వచ్చిపోతున్నారంట. అది కూడా తన ఆస్తుల సంరక్షణ కోసమే అంటున్నారు.అధికారంలో ఉన్న సమయంలో జీవన్‌రెడ్డి అడ్డగోలు వ్యవహారాలు నడిపి ఓటమి తర్వాత పార్టీని గాలికి వదిలేశారంట. కేసీఆర్ చుట్టూ దయ్యాలు ఉన్నాయని గత కొంతకాలంగా కవిత ఆరోపణలు చేస్తున్నారు. ఆ లిస్టులో మాజీ ఎమ్మెల్యేలు షకీల్, జీవన్‌రెడ్డిలు కూడా ఉన్నారంటున్నారు. సిఎంఆర్ బియ్యం కుంభకోణంలో షకీల్ తప్పించుకుని తిరుగుతుండగా, మూడో స్థానంలో ఓటమిపాలైన మరో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నియోజకవర్గంలో కనిపించకపో వడంపై కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీలతో లోపాయికారీ ఒప్పందాలు కుదుర్చుకున్న మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సొంత పార్టీ వ్యవహారాల్లో తనకేమి సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నాడని పార్టీ శ్రేణులు గుర్రుగా ఉన్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపేందుకు కనీసం ప్రెస్ మీట్ సైతం పెట్టలేదని, దాంతోపాటు అనేక అంశాలు కేసీఆర్ దృష్టికి రావడంతో ఆయన జీవన్‌రెడ్డిపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారంట. మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నిత్యం కేసీఆర్‌తో ఫామ్ హౌస్ లో ఉంటూనే పార్టీ అంతర్గత విషయాలు వ్యవహారాలన్నింటినీ ఎప్పటికప్పుడు కొందరు సన్నిహితులకు, ఇతర పార్టీలో ఉన్న వారికి వాట్సాప్ ద్వారా చేరవేసినట్లు కేసీఆర్, కేటీఆర్ నోటీస్ చేశారంట.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com